

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 21 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 24

# పూల పండుగ

- నేటి నుంచి బతుకమ్మ వేడుకలు
- ఉయ్యాల పాటలు • ఆడ బిడ్డల ఆటలు
- ఎంగిలి పూలతో ప్రారంభం • సద్దులతో ముగింపు
- సిద్ధమవుతున్న అతివలు • మార్కెట్లో సందడి
- ఉమ్మడి జిల్లాలో నేటి నుంచి బతుకమ్మ సందడి
- బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క రాక

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్....

ఉమ్మడి జిల్లా కు పండుగ వాతావరణం వచ్చింది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఊరూరా బతుకమ్మ వేడుకలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. వేయి స్తంభాల దేవాలయం వద్ద ఆది వారం సాయంత్రం ఐదు గంటలకు జరిగే బతు కమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్కలు , ప్రజాప్రతినిధులు పాల్గొను న్నారు. ఉమ్మడి జిల్లాలో నేటి నుండి బతుకమ్మ సందడి ప్రారంభం కాగా ఆడ పడుచులు పలు రకాల పూలు సేకరించి భక్తి శ్రద్ధలతో బతుక మ్మను పేరుస్తారు. సాయంత్రం వేళ ఆలయాలు, చెరువులు, కూడళ్ల వద్ద మిగతా 2లో..



## ఆగిన యూరియా లారీ... కదిలిన అధికారుల యంత్రాంగం


జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు కదిలిన అధికారులు

యూరియా లారీని గమ్యస్థానానికి చేర్చిన పోలీసులు

రైతులకు ఇబ్బంది కలగకుండా సజావుగా సాగిన యూరియా పంపిణి

2 లో

## మావోయిస్టుల కరపత్రాల కలకలం



2 లో

## బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్: బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం కావడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, మిగతా 2లో..

## మావోయిస్టుల కరపత్రాల కలకలం



వెంకటాపురం,నూగూరు సెప్టెంబర్20, సూర్య మేజర్ న్యూస్ మలుగు జిల్లావెంకటా పురం చర్ల ప్రధాన రహదారిపై మా వోయిస్టుల కరపత్రాలు కనిపించడం స్థానికంగా కలకలం రేగింది. మం డల పరిధి లోని పాత్రపు రం, టేకులబోరు గ్రామా ల మధ్య ఈ కరపత్రా లను మావో యిస్టులు వదిలారు. కేంద్ర కమిటీ పేరిట విడుదలైన ఈ కరపత్రాల్లో ఈ నెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు మావోయిస్టు పార్టీ వ్యవస్థాపక వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, విప్లవ ఉద్యమాన్ని కాపాడాలని, కగార్ ఆపరేషనన్ను విఫలపరచాలని పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కరపత్రాలను తొలగించినట్లు సమాచారం.

## ఆగిన యూరియా లారీ...
## కదిలిన అధికారుల యంత్రాంగం




ఇనుగుర్తి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఉదయం 7 గంటలకే యూరియా బస్తాలతో ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంకు రావాల్సిన లారీ బ్రేక్ డౌన్ అవ్వడంతో గమ్యస్థానానికి రెండు కిలోమీటర్ల దూరంలో నిలిచిపోయింది. అప్పటికే రైతులు పెద్ద సంఖ్యలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంకు చేరుకొని క్యూలో గంటల తరబడి వేచి ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారుల యంత్రాంగం హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. తొర్రూర్ డివిజన్ డిఎస్పి కృష్ణ కిషోర్ మరియు ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి ఆధ్వర్యంలో నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు యూరియా బస్తాల లారీని జెసిబి సహాయంతో గమ్యస్థానానికి చేర్చారు.దీంతో పోలీసుల సాహసానికి రైతులు అభినందనలు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాహసిల్దార్ తరంగిణి మరియు వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ యూరియా బస్తాలను పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ భాస్కర్, పోలీస్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కొరకు
## సమన్వయంతో పని చేయాలి
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

మొదటి పేజీ తరువాయి..

చైల్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ ఇతర ప్రతినిధులు పాల్గొన్న సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడంలో కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను చాకిరీ నుండి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి పునరావాస కార్యక్రమాలు చేపట్టవలసిన బాధ్యత వివిధ శాఖల అధికారులపై ఉందని తెలిపారు. బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్స్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు వినోద్ కుమార్, కుమారస్వామి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్స్ కల్పన, భాస్కర్, రవికుమార్, షేర్ ఎన్జీఓ, స్కోప్ ఎన్జీఓ కోఆర్డినేటర్లు శిరీష, మనోజ్ కుమార్, ముస్కాన్-గీఐ పోలీస్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ లు రాజన్ బాబు, రవికుమార్, సతీష్, చాంద్ పాషా, రమేష్, సిద్దయ్య లు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్. ఐ సుధాకర్, ఎస్సై భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సముద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రామారావు, హోమ్ గార్డ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పూల పండుగ

మొదటి పేజీ తరువాయి..

ఉయ్యాల పాటలు పాడుతూ బతుకమ్మ ఆడతారు. మహిళలు, యువతులు, చిన్నారుల కోలాటాలు, నృత్యాలతో సందడి నెలకొంటుంది. మహాలయ అమావాస్య రోజున ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమయ్యే వేడుక సద్దుల బతుకమ్మ తో ముగుస్తాయి.

### సంస్కృతికి ప్రతీక...

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ. ఈ పండుగ వస్తోందంటే ఆడపడుచులంతా పుట్టింటికి చేరుకుంటారు. గన్నేరు, తంగే డు, గునుగు, అటవి చామంతి, బంతి, నందివర్ధనం, గుమ్మడి , బీర, కట్ల పూలు, మందార, గులాబి, జాజి, రుద్రాక్ష తదితర పూలు సేకరించి బతుకమ్మలు పేరుస్తారు.గునుగుపూలు ఆకర్షణీయంగా కనిపించేందుకు రంగులు అద్దుతారు .ఎంతఎత్తుగా బతుకమ్మ పేరిస్తే అంత సంపద సమకూరుతుందని మహిళల విశ్వాసం. దీంతో మొదటి , చివరి రోజున బతుకమ్మలను పేర్చడంలో మహిళలు పోటీ పడతారు. బతుకమ్మలను ఒక చోట చేర్చి, మధ్యలో గౌ రమ్మను ప్రతిష్టించి పూజలు చేస్తారు. పాటలు, పాడుతూ , కోలాటాలు ఆడిన తరువాత నీటి లో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజులు ముందు బొడ్డెమ్మ పండుగ వేడుకలు నిర్వహిస్తారు.

బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు డిప్యూటి సీఎం, మంత్రులు రాక ....



వేయి స్తంభాల దేవాయలంలో ఆదివారం బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు. బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్దం చేశారు.

## సీహెచ్ సీలో
## రక్త దాన శిబిరం



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య): భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 17 నుండి అక్టోబర్ 02వరకు నిర్వహిస్తున్న 'సేవా పక్వాడ్ అభియాన్ ' కార్యక్రమాల్లో భాగంగా బీజేపీ జిల్లా అద్యక్షుడు సౌడ రమేష్ ఆదేశానుసారం శనివారం ఈరోజు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సీహెచ్ సీ ఆసుపత్రి లో బీజేపీ మండల అద్యక్షుడు సట్ల వెంకటరమణగౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి అయిలోని అంజిరెడ్డి పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ మనం చేసిన రక్తదానం ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జనగామ జిల్లా ఓబిసి అద్యక్షులు బాల్నె శ్రీనివాస్ , దళితమోర్చా అద్యక్షుడు రడపాక ప్రదీప్ , జిల్లా కార్యవర్గ సభ్యుడు కందిమల్ల కృష్ణమూర్తి, జిల్లా మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్, చిల్పూర్ మండల అధ్యక్షులు గంట ఉపేందర్ యాదవ్, స్టేషన్ ఘనపూర్ మండల ఉపాధ్యక్షుడు చట్ల సురేష్, సంద్ర రమ, ప్రధాన కార్యదర్శి బూర్ల విష్ణుమూర్తి , బీజేవైఎం నాయకులు కొలనుపాక శరత్ కుమార్, వడ్లకొండ అశోక్ , మండల మహిళామోర్చా అద్యక్షురాలు ముద్రవేణి రజిత, చిక్కుడు సునిత, వంగ వేణు, రక్తదాన శిబిరం క్యాంపు ఇంచార్జ్ డాక్టర్ పగిడిపాటి కరుణాకరుణాకర్ రాజు, సూపరిండెంట్ డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రదీప్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ట్రాన్స్ జెండర్స్ తమ హక్కులను తెలుసుకోవాలి
### ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్:20 సెప్టెంబర్: మేజర్ న్యూస్: (సూర్య) ట్రాన్స్ జెండర్స్ తమ హక్కులను తెలుసుకోవాలని తద్వారా ఇతర వ్యక్తుల వేధింపుల నుండి రక్షించుకోగలుగుతారని వరంగల్ జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మల గీతాంబ అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ భవనంలో ట్రాన్స్ జెండర్స్ హక్కుల అవగాహన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లింగమార్పిడి వ్యక్తులు ఎదుర్కొనే వేధింపుల నుండి న్యాయపరంగా రక్షణ పొందేందుకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించవచ్చుని తెలిపారు. లింగమార్పిడి వ్యక్తుల హక్కుల రక్షణ చట్టం ట్రాన్స్ జెండర్ వ్యక్తులను శారీరక, మౌఖిక, భావోద్వేగ, లైంగిక, మానసిక ఇతర వేధింపుల నుండి రక్షిస్తుందని, ట్రాన్స్ జెండర్ లను వేధింపులకు గురి చేసిన వారికి శిక్ష విధించబడుతుందన్నారు.ట్రాన్స్ జెండర్ లు తప్పనిసరిగా ట్రాన్స్ జెండర్ కార్డును పొందాల్సిందిగా తెలిపారు. ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొనే ఎటువంటి న్యాయపరమైన సమస్యల నైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు పరిష్కరిస్తాయని భరోసా కల్పించారు. ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గర్లోని పోలీస్ స్టేషన్లను సంప్రదించి న్యాయం పొందాల్సిందిగా, ఒకవేళ అక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయ సేవ సంస్థలను ఆశ్రయించాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, సీనియర్ న్యాయవాది తీగల జీవన్ గౌడ్, మాస్ కమ్యూనిటి నుండి లైలా, సుమారు 70 మంది ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.



# సజావుగా కొనసాగుతున్న జాతీయ రహదారుల పనులు

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్: జాతీయ రహదారుల పనులు సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారుల పనుల ప్రగతిపై హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్






సెక్రెటరీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు.జిల్లా నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బెన్ షాలోమ్ తో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని దుద్దేడ లో 365 బి జాతీయ రహదారి పనులు సాఫీగా కొనసాగుతున్నట్లు కలెక్టర్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కి వివరించారు.51 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు సజావుగా జరుగుతున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ గోపిరామ్, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### వైద్యాధికారి రంజిత్

తాడ్వాయి సెప్టెంబర్ 20మేజర్ న్యూస్ సూర్య : వ్యక్తిగత పరిశుభ్రతతోనే





సంపూర్ణం ఆరోగ్యంగా ఉంటారని కాటాపూర్ వైద్యాధికారి రంజిత్ కుమార్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమములో భాగంగా కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ సెంటర్ల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీ పరిధిలోని 11 గ్రామాలలోని ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని పరీక్షించి అవసర మైన పరీక్షలు నిర్వహించారు.357మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.స్కానింగ్,ఎక్స్ రే కోసం ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో సాధారణ వైద్య నిపుణులు మునిష్ వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వికసించకుండానే వాడిపోతున్న రాజీవ్ యువ వికాసం పథకం

### నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం

### రేనుకుంట్ల సురేష్

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ అధికార ప్రతినిధి

జెడిమల్లంపల్లి, సెప్టెంబర్20( మేజర్ న్యూస్ సూర్య) బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేణికుంట్లసురేష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో మోసం బయటపడిందని రాజీవ్ వికాసంపథకాన్ని అమలు చేయకుండానే బుట్టలో పడేసి నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేశారని టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి రేనుకుంట్ల సురేష్ఆరోపించారు రాజీవ్ యువ వికాసం పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వలె విజయవంతంగా చెత్త బుట్టలోకి చేరిపోయిందని ఈ పథకం అమలు విధానంపై పునరాలోచన చేస్తాం అని రాష్ట్ర క్యాబినెట్ తెలంగాణ యువతపై ఓ పిడుగును పడేసిందన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 తారీఖున రెండు లక్షల మంది అబ్ధిదారులను ప్రకటించి పథకం మంజూరు పత్రాలను అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు వట్టి మాటలు అయ్యాయన్నారు.రేవంత్ చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మిన తెలంగాణ యువత సుమారు 16 లక్షల మంది ఈ పథకానికి నమోదు చేసుకున్నారని, నమోదు చేసుకోవడానికి ప్రతి ఒక్క యువకుడికి సుమారు 200 నుంచి 300 రూపాయల వరకు ఖర్చు అయిందని అన్నారు దీని ద్వారా ప్రభుత్వానికి సుమారు 30 కోట్ల రూపాయల వరకు ఆదాయం




కలిగిందని అన్నారు నమ్మిన యువకులకు కాంగ్రెస్ తన హామీలను పక్కనబెట్టడం ఇదే తొలిసారి కాదు.కాంగ్రెస్ చేస్తున్న ఇలాంటి మోసపూరిత ప్రకటనలను ప్రజలు నిరుద్యోగులు గమనిస్తూనే ఉన్నారన్నారు ఎంతో ఆర్భాటంతో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఊసే లేదు ఉద్యోగాల కల్పన అటుంచితే కనీసం స్వయం ఉపాధికి కార్పొరేషన్ రుణాలు తీసుకుందామన్నా యువతను మోసగాళ్లుగా చిత్రించి కాంగ్రెస్ ఆ పథకాన్ని కూడా ఆపేయడం ఆక్షేపణీయం అన్నారు ఎంతో తెలివితో ఆలోచించే తెలంగాణ యువత ఇప్పటికైనా కాంగ్రెస్ కపట నాటకాలను గుర్తించాలని ఒడ్డెక్కే దాన్క ఓడ మల్లన్న ఒడ్డు దాటినాక బోడ మల్లన్న అనే రీతిలో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి సరైన సమయంలో సరైన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు



## ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా ఫింఛన్లు పెంచాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ

### ఎంపిడిఓ కు వినతిపత్రం అందజేత

మల్హర్, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఫించన్లు పెంచాలని, అలాగే వికలాంగుల ప్రదాన సమస్యలు పరిష్కరించాలని శనివారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బొమ్మ మహేందర్ కు వినతిపత్రం అందజేశారు. అర్హులైన వికలాంగులకు అర్థక సహకారంగా రూ 5 లక్షల నుంచి 15 లక్షల వరకు గ్రాంట్ రూపంలో స్వయం ఉపాధి పథకం కింద అందజేయాలని, ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ 6 వేలు, ఆసరా పెన్షన్లు రూ 4 వేలు, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ 15 వేలు వెంటనే ఇవ్వాలని ఇచ్చిన తేది నుంచి బకాయిలతో సహ చెల్లించాలని ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారుల అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తు చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలని వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్, కాలేజీల్లో ఉచిత ప్రవేశాలు కల్పించాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల నాయకులు రాజయ్య, జల్లారపు రాజేందర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నారమల్ల నవీన్, ఆజ్మీర దేవేందర్, ఆత్కూరి విష్ణు, ఆత్కూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ - ప్రతి పౌరుడి బాధ్యత

### బీజేపీ రాష్ట్ర నాయకులు- డా.కాళీ ప్రసాద్



గీసుగొండ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): స్వచ్ఛభారత్ ప్రతి పౌరుడి బాధ్యతని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు.శనివారం భారతీయ జనతా పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో శాయంపేట హావేలి గ్రామం శ్రీ పాంచాల రాయస్వామి ఆలయంలో సేవాపక్షం 2025 లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీప్రసాద్ హాజరై విద్యార్థులతో కలిసి ఆలయ ప్రాంగణంలో శుభ్రం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, పరిశుభ్రత వలన రోగాలు తగ్గి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అని పేర్కొన్నారు.ప్రతి ఇంటి నుంచి శుభ్రత ప్రారంభమైతే దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, ప్రభుత్వం ప్రయత్నాలు మాత్రమే కాకుండా ప్రజల సహకారం అవసరం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సల్ల రాజు ,జిల్లా కార్యవర్గ సభ్యులు,అల్లం కేదారి,మండల కార్యదర్శి కందికొండ ప్రదీప్,స్వామి,సల్ల,గుండేటి రాజు, రమేష్,ఎల్లబోయిన కుమారస్వామి, కందారి మురళి,కొంగర పోతాన్ బాబు, కొంగర అర్జున్ కొంగర అభిలాశ్,నమిల్ల చరణ్,లోకేష్,పొన్నాల రాజు, సాంబయ్య,కొంగర వెంకటేశ్వర్లు, అల్లం నాగరాజు,బీజేపీ నాయకులు, గ్రామమస్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ , సెప్టెంబర్ 20 ,మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. కార్యక్రమంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యాకుసుమం ఎలుకటి అరుణ్ ఎంబిబిఎస్ సీటు సాధించడం హర్షణీయం



టేకుమట్ల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య కుమారుడు ఎలుకటి అరుణ్ ఎంబిబిఎస్ లో సీటు సాధించడం పట్ల అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ ఆరకోండ రాజయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ హర్షం వ్యక్తం చేసి, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద దళితకుటుంబంలో పుట్టిన అరుణ్ అహర్నిశలు కష్టపడి చదువులో రాణించి నేడు ఎంబిబిఎస్ లో సీటు పొందడం గొప్పవిషయం అని, అరుణ్ రానున్న రోజుల్లో పేద వర్గాలకు వైద్యం అందించే విషయంలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబాల రమేష్, ఆరకోండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ కు పటిష్టమైన చర్యలు చేపట్టాం

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేస్తాం**

**ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం**

**బడిబాట తో విద్యార్థులందరిని పాఠశాలల్లో చేర్పించి విద్యను అందిస్తున్నాం**

**విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయిస్తాం**

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్**






జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్: విద్యా వ్యవస్థకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లో విద్యా వ్యవస్థ పటిష్టత కొరకు తీసుకుంటున్న చర్యలను హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. జిల్లా నుండి విద్యా శాఖ అధికారి, జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు.విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నివేదించారు. పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాల పంపిణీ, విద్యార్థులకు యూనిఫామ్ 2 జతలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నిరంతరం మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షించడమే గాక భోజనానికి వినియోగించే కూరగాయలు, గ్రుడ్లు, పప్పు వంటి సామగ్రి నాణ్యతను పరిశీలించడం జరుగుతున్నదన్నారు.లైబ్రరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, భవిత పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించామన్నారు. కిచెన్ షెడ్స్, కాంపౌండ్ వాల్ లను జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్నామన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతిరోజు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు పాఠశాలలను, అంగన్ వాడి కేంద్రాలను తప్పనిసరి గా తనిఖీ చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు భోజనం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సివిల్ వర్క్స్ ను పర్యవేక్షిస్తున్నామని, కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటేనే విద్యపై దృష్టి పెడతారని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ప్రతి రోజు అధికారులు పర్యవేక్షిస్తూ ఫోటోలు అప్ లోడ్ చేయాలన్నారు.9, 10, ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ప్రతిరోజు పకడ్బందీగా అమలు పరచాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏ.ఎం.ఓ.శ్రీనివాస్, జిల్లా బాలికల పరిరక్షణ అధికారిణి గౌసియా బేగం, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

**ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగామ సూర్య జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్: రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో యూరియా నిల్వలను సమృద్ధిగా సమకూర్చినట్లు ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో అన్ని మండలాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఘనపూర్ డివిజన్ లో 120 మెట్రిక్ టన్నులు,రఘునాథపల్లి 34 ,లింగాలఘనపూర్ 27,జాఫర్గడ్ లో 20, ఘనపూర్ స్టేషన్ లో 20 , చిల్పూర్ లో 20, పాలకుర్తి డివిజన్ లో 100,దేవరుప్పుల లో25,కోడకండ్ల లో 35,జనగామ డివిజన్ లో 60, తరిగొప్పుల లో 10, నర్మెట్ట లో 15,బచ్చన్నపేట లో 15, జనగామ లో 20 టన్నులు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు.ప్రభుత్వ సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న యూరియా: 280 మెట్రిక్ టన్నులన్నారు.అదనంగా ప్రైవేట్ రీటైల్ దుకాణాలలో 200 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యం అన్నారు. ఎన్ ఎఫ్ ఎల్ కంపెనీ నుండి 500 మెట్రిక్ టన్నుల యూరియా రేక్ చేరుకోనుంది. ప్రభుత్వ , ప్రైవేట్ నిల్వలను కలిపి జిల్లాలో మొత్తం 1000 మెట్రిక్ టన్నులకుపైగా యూరియా నిల్వలు రేపటికి అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. రైతుల కోసం సమయానుకూలంగా యూరియా సరఫరా జరిగేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందన్నారు . ప్రతి మండలానికి తగిన కోటా కేటాయించామని, రైతులు తమకు కేటాయించిన పిఎసిఎస్ మార్క్ఫెడ్ ఆగ్రో తదితర సంస్థల ద్వారా లేదా



ప్రైవేట్ రీటైల్ షాపుల ద్వారా యూరియా పొందవచ్చన్నారు .ప్రతి రైతు తన అవసరానికి అనుగుణంగా యూరియా కొనుగోలు చేసుకోవచ్చన్నారు.జిల్లా రైతులు ప్రశాంతంగా సాగు పనులను కొనసాగించవచ్చుని,వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి సిబ్బంది, సహకార సంఘాలు సమన్వయంతో పని చేయాలన్నారు .జిల్లాలో యూరియా కొరతకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం లేదని తెలిపారు. రైతులు ఆందోళనకు గురి కాకుండా సాగు పనులు చేసుకోవచ్చన్నారు.





# కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు



### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా జరిగిన సమావేశంలో తొర్రూరు మండలం వెలికట్టే గ్రామానికి చెందిన సుమారు 50 మంది గౌడ కులస్తులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత వారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి ఝాన్సి రాజేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం





ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే పటిష్టమైన వేదికగా కాంగ్రెస్ నిలుస్తుందని, పార్టీ బలోపేతం కోసం కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు తమ శక్తి సామర్థ్యాలను వినియోగించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌడ కులస్తులు మాట్లాడుతూ, తమ సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీని వీడటానికి నిర్ణయించుకున్నామని, గ్రామీణ అభివృద్ధి సాధ్యమయ్యే మార్గం కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని నమ్మకం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలి

### లేనిపక్షంలో ప్రజా కోర్టులో నిలబడక తప్పదు

### శనిగరపు రవీందర్ మాదిగ

కమలాపూర్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ దుయ్యబట్టారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం గ్రామపంచాయతీ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చి వాటిని అమలుపరచడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మొద్దు నిద్ర ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచుతామని చెప్పి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు ఆ హామీ పై ప్రజా ప్రభుత్వం సమీక్ష చేయలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు పరచకపోయినా ప్రజల పక్షాన నిలబడి నిర్విరామ పోరాటం నిర్వహించే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వెంట వికలాంగులు నిలబడాలని పెన్షన్ పెరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. మందకృష్ణ మాదిగ పట్టుబడితే ఎలా ఉంటుందో వైఎస్ ప్రభుత్వమే ఉదాహరణ అని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే పెన్షన్ల పెంపు పై స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి తాడే రాజు, మండల అధ్యక్షులు శనిగరపు జనార్ధన్, గ్రామ అధ్యక్షురాలు గొట్ట రమ్య, కార్యవర్గ సభ్యులు దేవరాజు చిన్న రాజయ్య, స్వరూప, సముద్రాల వీరస్వామి, దేవరాజు చిన్న సమ్మయ్య, సముద్రాల రాజేందర్, ఎగితే చంద్రకళ, చీరాల వెంకటపతి, కిన్నెర జయమ్మ, సముద్రాల సుమలత, ఎగితే సమ్మయ్య, బుర్రి సారయ్య, షేకు హుస్సేన్ బి, గండి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.





# రాం నగర్ లో ఎమ్మెల్యే, మేయర్,కమిషనర్ పర్యటన

### రోడ్డు వెడల్పు,సైడ్ డ్రైనేజీ పరిశీలన



హనుమకొండ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ రాం నగర్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ,నగర కమిషనర్ శ్రీ చాహత్ బాజ్ పాయ్ లు పర్యటించారు.పోలిస్ పరేడ్ గ్రౌండ్ పక్క నుంచి చాలా కాలనీలకు అనుసంధానంగా ఉండే రోడ్డు కొరకు నిర్మాణం, సైడ్ డ్రైనేజీ మరియు వెడల్పు కార్యక్రమం పై క్షేత్ర స్థాయిలో కాలనీలో పర్యటిస్తూ పరిశీలించారు. అనంతరం వెయ్యి స్తంభాల దేవాలయ ఆవరణలో జరుగుతున్న ఎంగిలి పూల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. నేడు పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆడటానికి వస్తారని ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



కొత్తగూడ సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దుర్గారం గ్రామపంచాయతీలో సిద్ధబోయిన సంజీవ కుటుంబ పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బానోత్ దేవేందర్ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సమక్షంలో 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి కొంత ధైర్యం చెబుతూ సదరం క్యాంపులో తన సొంత కారులో తీసుకొని సదరం క్యాంపుకు వెళ్లి వికలాంగుల సర్టిఫికెట్ ఇప్పించి మంత్రి సీతక్క తో దృష్టికి తీసుకెళ్లి పింఛను ఇప్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్, సారంగపాణి, శ్రీను,నరేష్, రామస్వామి, రామస్వామి, రామ్మూర్తి పాల్గొన్నారు.

# నేను మళ్లీ పోటీ చేసేది లేదు

## వ్యక్తి గత విమర్శలతో నీచ స్థాయికి దిగజారుతున్నారు

## 21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా

## రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తా

## మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి




స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్20,మేజర్ న్యూస్ (సూర్య): నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కొంతమంది కళ్ళకు కనిపోయించడం లేదని మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.శనివారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రాలలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 34మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 34లక్షల 03వేల 944రూపాయల విలువగల చెక్కులను, 38మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 15లక్షల 47వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకొంత మంది రాజకీయంగా మాట్లాడకుండా వ్యక్తి గత విమర్శలు చేస్తూ అత్యంత నీచ స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి వారి వల్ల ప్రస్తుత రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 100పడకల అస్పత్రి నిర్మాణం జరగడం లేద, ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ డివిజన్ ఆఫీస్ నిర్మాణం జరగడం లేదా ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ పనులు జరగడం లేదా, గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగడం లేదా, గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం జరగడం లేదా ఇవేవి వారి కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు.తాను తప్పుడు పనులు చేయనని ఎవరి దగ్గర తల వంచనని స్పష్టం చేశారు. మళ్ళీ ఎమ్మెల్యే గా పోటీ చేసేది లేదని తనకున్న ఏకైక ఎజెండా,జెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కలిసిరావాలని కోరారు.నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత తనదేనని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం 3ఏళ్ళు ఉంటుందని, రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఉన్న చెడ్డ పేరును తొలగించి అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంగా పేరు తెస్తానని వెల్లడించారు. వినూత్న సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుపేద ప్రజల కష్ట సుఖలలో పలుపంచుకుంటూ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 2నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దేశంలో ఎక్కడా లేని సంక్షేమపథకాలు అమలుచేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, పేద ప్రజలకు సన్న బియ్యంతో కడుపు నిండుతోందని, 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ జరిగింది. రైతు భరోసా అందుతోందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గ్రామ గ్రామాన సిసి రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జూలు కుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో డిఎస్ వెంకన్న , తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడివో విజయశ్రీ, ఏవో చంద్రన్ కుమార్ ,మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి,మాజీ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి,జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,అంబటి కిషన్ రాజు, అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

### ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగ

### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రవీందర్



వర్ధన్నపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: పూలను పూజించే గొప్ప సంస్క ృతి మన తెలంగాణ రాష్ట్రానికి ఉన్న గొప్పతనం అని వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబెల్లి రవీందర్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు డి రాజకుమారి ఆధ్వర్యంలో రంగురంగుల పూలతో విద్యార్థులు బతుకమ్మను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ లను ఏర్పాటు చేసి, బతుకమ్మ ఆట పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు నాగబెల్లి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకృతిలో విరబూసే ప్రతి ఒక్క పూలను ఒక్క దగ్గరికి చేర్చి పసుపుతో గౌరవం చేసి బతుకమ్మను పేర్చి ప్రకృతిని ఆరాధించే గొప్ప వరప్రసాదంగా బతుకమ్మ పండుగను భావిస్తారన్నారు. ఆడపడుచులకు ఈ పండుగ ప్రత్యేకమని అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్యాల బెట్రిసు, ఏం అనిత, ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయల సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏకశిల ఈ - టెక్నో పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు

### ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి

వర్ధన్నపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్క ృతి తెలంగాణ సంస్క ృతి అని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. ఐనవోలు మండలంలోని ఖమ్మం హైవే పై గల





ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యండి. బాబా ఆధ్వర్యంలో బతుకమ్మ లోగోను పూలతో ఆవిష్కరించారు. అనంతరం దాని చుట్టూ బతుకమ్మ లను ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి



మాట్లాడారు. ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగను భావిస్తారన్నారు. ఆడపడుచులకు ఈ పండుగ ప్రత్యేకమని అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యండి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆగ్రహం



## రేగొండలో ప్రధాన రహదారిపై ధర్నా

రేగొండ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి–పరకాల ప్రధాన రహదారిపై శనివారం ధర్నా నిర్వహించారు. గండ్ర దంపతుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం మండలాధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇల్లు పేరుతో ఇసుక మాఫియా బహిరంగంగా నడుస్తోందని ఆరోపించారు. ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయడం, రైతులకు యూరియా బస్తాలను సకాలంలో అందించడంలో విఫలమవడంపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళడం, రావడం తప్ప చేసిందేమీ లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధడి కరుణాకర్ రెడ్డి, సామల పాపిరెడ్డి, గంపల లింగన్న, బానోత్ బిక్య నాయక్, కానుగంటి శ్రీనివాస్, రఘుసాల తిరుపతి, బండి రమేష్, కుమార్, ఎడ్ల అనుష్ రెడ్డి,



దాట్ల రాజేందర్, ముద్దమల్ల సమ్మయ్య, బావండ్లపల్లి శోభన్, తాళ్లపల్లి చింటూ, బానోత్ వినోద్, శ్రీపతి నాగరాజు, రాజి రెడ్డి, ల్యాదల్ల కిరణ్, మల్లెబోయిన స్వామి, కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ లో సీటు సాధించిన

# భవ్య శ్రీకి ఘన సన్మానం

గణపురం రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: ప్రొబెల్ మోడల్ హై స్కూల్ లో విద్యనుఅభ్యసించి ఎంబిబిఎస్ లో సీటు సాధించిన బొల్లి భవ్య శ్రీని శనివారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన బొల్లి బాబు ప్రేమలతల కుమార్తె బొల్లి భవ్య శ్రీ మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో 10వ తరగతి వరకు చదివి అనంతరం విద్యాన్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొని విద్యార్థినికి ఘనంగా శాలువాతో సన్మానించి మేమెంటో అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకొచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు అభినందించారు ఇలాగే ప్రతి విద్యార్థిని కష్టపడి జీవితంలో తమ లక్ష్యాల్ని సాధించాలని కోరారు కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్, డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా భవ్యశ్రీని అభినందించారు.

## ప్రొబెల్ పాఠశాలలో ఘనంగా ఫ్లవర్స్ డే వేడుకలు

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు



గణపురం రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: గిజుబాయ్ ప్లేవే లో భాగంగా శనివారం ప్రొబెల్ మోడల్ హై స్కూల్ లో ఫ్లవర్స్ డే వేడుకలు ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ రకాల పూలు పత్రాలతో నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించగా వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ చిన్నతనం నుండి అన్ని విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం వల్ల రాబోయే రోజుల్లో వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు అదేవిధంగా వారికి ప్రతి అంశంపై అవగాహన కల్పించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## నెక్కొండ బస్టాండ్ సమస్యలపై ఎమ్మెల్యే, ఆర్టీసీ డిఎం పరిశీలన

### బస్టాండ్ అభివృద్ధికై సానుకూల స్పందన

నెక్కొండ సెప్టెంబర్ 20: నెక్కొండ బస్టాండ్లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు ఆర్టిసి అధికారులతో చర్చించి స్వయంగా ఆర్థిక ఆర్ఎం ను తనతోపాటు నెక్కొండలో బస్టాండ్ సమస్యలు పరిశీలనకై వచ్చేలా చూశారు. శనివారం నెక్కొండ బస్టాండ్ లో ఉన్నట్టు వంటి అనేక సమస్యలపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆర్ టీ సి ఆర్ఎం విజయ్ భానుతో చేయాల్సిన అభివృద్ధిపై చర్చించారు. బస్టాండ్ ఆవరణలో సి సి ,బస్టాండ్ కి ముందు ఉన్నట్టు వంటి షాపింగ్ కాంప్లెక్స్, బస్టాండ్ కి మరమ్మతులు, రంగులు వేయుటపై వివరించారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన కన్నా తెలపై ఆర్ఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో ఆర్టీసీ డిఎం లక్ష్మి ప్రసన్న, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, గా మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్ ,పట్టణ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్, లావుడ్య తిరుమల్ , మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను ,పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి ,మహిళా జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బోడ శ్రీకాంత్ ,బోడ ప్రవీణ్, ఉప్పల లక్ష్మాన్ బొడ్డుపల్లి యాదగిరి బాధవత్ బీమన్న ఉషిల్లపాటి రాజు బొల్లెబోయిన సురేష్ లావుద్యా రమేష్ పసునూరి లక్ష్మినారాయణ దొమ్మటి నారాయణ దూదిమెట్ల రాజమౌళి రావుల రాజు మండలకాంగ్రెస్ నాయకులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం బాలుర గిరిజన గురుకులంలో ముందస్తు

# బతుకమ్మ వేడుకలు



కాటారం, సెప్టెంబర్ 20, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర పాఠశాలలో బతు కమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని చాలా ఉత్సాహంగా ఆనంద ఉత్సాహాలతో పాఠశాల ప్రాంతం కనబడింది. సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలం గాణ సంస్క ృతి కి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుం దని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణలో అంతర్భాగమని అందుకే ప్రతి ఒక్క ఆడపడుచు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో బతుకమ్మ పండుగలో పాల్గొనడం సంతోషకర విషయం అని అన్నారు. కుటుంబ సుఖ సమృద్ధి కోసం, అన్నదాతలైన రైతుల పంట బాగుండాలని ప్రార్థిస్తూ జరుపుకునే పండుగని కళాశాల ప్రిన్సిపాల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, వార్డెన్లు బలరాములు, ఉపాధ్యా యులు నాగమణి, స్వప్న, సంపత్, సంతోష్, కృష్ణమాచారి, గోపాలకృష్ణ, నీలిమ, రజిత, పద్మ, రాజబాబు, జక్కు వీరయ్య, రజనీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బోడగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



హనుమకొండ , సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్, బోడగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ స్నేష శబరీష్ సందర్శించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేది వరకు పక్షం వరకు పక్షం రోజుల స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పై చర్చించారు. మహిళలకు ఏ విధమైనటువంటి ఆరోగ్య సమస్యలకు సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసి పోర్ట్ ను సందర్శించి ఏ మందులు అందుబాటులో ఉన్నాయని పరిశీలించారు. ఔషద పోర్టల్ లో నమోదు చేస్తున్న వివరాలను , స్టాకును పరిశీలించారు. అక్కడకు వచ్చిన మహిళలతో ప్రత్యేక వైద్య శిబిరం గురంచి ఎలా తెలుసుకున్నారని , ఏ విధమైన





సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు దీర్ఘకాలిక వ్యాధులు, టిబి స్క్రినింగ్ , నిర్ధారణ, రక్తహీనత, చెవి, ముక్కు, గొంతు , చర్మ సంబంధ వ్యాధులు, మానసిక సంబంధ వ్యాదులు మొదలైనటువంటి పరీక్షలు చేస్తారని ఈ అవకాన్ని ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్ ఓ అప్పయ్య , బోడగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి డాక్టర్ సృజన్ జేరూష తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనన్న

దంతాలపల్లి, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనన్న అన్నారు.బస్సు యాత్ర శనివారం మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను





వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులకు 25 వేల పెన్షన్,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,బస్సు,ట్రైన్లో ఉచిత బస్ పాస్ సౌకర్యం,జీవిత బీమా ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా ఉద్యమకారుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి దానిద్వారా ఉద్యమకారులకు రావలసినటువంటి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధసిరి రజనీకాంత్,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బుద్ధసాని వెంకటేశ్వర్లు,దంతాలపల్లి మండల అధ్యక్షులు వెంకన్న,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, లింగయ్య, సతీష్, ధర్మారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### పెట్ పార్క్,బాల సముద్రం మార్కెట్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి సందర్శన



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ పరిధి బాలసముద్రం లోని పెట్ పార్క్ తో పాటు మార్కెట్ ప్రాంతం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్ధవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ చెత్త సేకరణ వాహనాలకు టైం షెడ్యూల్ ను ఏర్పాటు చేసి సూచించిన సమయానికి వాహనాలు వచ్చి చెత్తను సేకరించే విధంగా స్ట్రీమ్ లైన్ చేయాలని తెలిపారు. వీధి వ్యాపారులు వ్యాపారాలు చేసుకొని వెళ్లి పోయే క్రమంలో పొగైన చెత్త వ్యర్థాలను అలాగే వదిలి వెళ్ళిపోకుండా గార్బేజ్ లో వేసే వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. డ్రైన్ ల నుండి తొలగించిన వ్యర్థాలను 24 గంటల్లోగా తొలగించాలని , బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద మొత్తంలో పూలను వినియోగిస్తారని మిగిలి పోయిన పూల వ్యర్థాలను సేకరించడం కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సేకరించి అట్టి ఉత్పత్తులతో కంపోస్టు ఎరువు తయారు చేసేలా చూడాలని ఆదేశించారు. బాలసముద్రం మార్కెట్ లో ఉత్పతి అయ్యే కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, మార్కెట్ పక్కన గల రోడ్డు సమస్య గురించి టౌన్ ప్లానింగ్ అధికారులు రిపోర్ట్ అందజేయాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతిభింబం:

# ప్రకృతి పండుగ



### సింగిడి వన్నెల పూల వైభవం
### పుడమి పులకరించు పూల జాతర
### తెలంగాణ బతుకమ్మ.. ఆడబిడ్డ గౌరమ్మ:
### నేటి నుండి బతుకమ్మ సంబరాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): బతుకమ్మ పండుగ నేపథ్యం : పురాణ కథలు: తెలంగాణలో అన్నింటి కంటే పెద్ద పండుగలు రెండు ఒకటి 'బతుకమ్మ' రెండవది దసరా .తెలంగాణ అంటేనే జాతరలు. పండుగలు ఇక్కడి ప్రజలయాసభాషకు, బతుకమ్మ పాట వేదిక. పరిమళం లేని పూలను పూజకు వాడరని అందరికీ తెలుసు అలాగని బతుకమ్మ ను పేర్చేటప్పుడు ప్రకృతిలో దొరికే ప్రతి పువ్వును ఉపయోగిస్తారు . పచ్చని ప్రకృతి నుంచి సేకరించిన పూలను మళ్లీ ప్రకృతి ఒడికి చేర్చటం చెరువులలో బతుకమ్మను నిమజ్జనం చేయడంలో ఆంతర్యం. చెరువులు కుంటలలో ఉన్న నీటిని శుభ్రపరచడానికి ఒక ఔషధంగా పనిచేస్తాయి. తెలంగాణలో సాధారణంగా భాద్రపద బహుళ పంచమి వరకు మెట్ట పంటలన్నీ ఇళ్లకు చేరుకుంటాయి. రోజుకో ధాన్యంతో పిండి వంటలు చేసి దైవానికి అర్పిస్తారు.బతుకమ్మ' ఇక్కడి ప్రజల సంస్కృతికి సంప్రదాయానికి నిలువుటద్దం బతుకమ్మ పండుగ :భారతీయులంతా దేవతలను పూలతో పూజిస్తారు. తెలంగాణ ప్రజలు మాత్రం పూలలోనే దేవతలను దర్శిస్తారు. దేవతలకు ప్రతి రూపం పొందిన పూల జాతర బతుకమ్మ. మహాలయ అమావాస్యతో మొదలై ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి మహర్నవమి వరకు జరుగుతుంది. ప్రకృతితో మనిషికి ఉండే సంబంధాన్ని స్పష్టంగా చెప్పిన పండుగ ఇది. తెలంగాణ మహిళల నిష్కల్మష హృదయమే బతుకమ్మ.ప్రతియేడు ఓ మధురజ్ఞాపకమే ఆడబిడ్డలు పుట్టింటి నుండి మెట్టినింటికి వెళ్లినా చిన్ననాటి జ్ఞాపకాలను చిరకాలం దాచిపెట్టే పండుగ. చరిత్ర పుటల్లో కథలు కథలు గా బతుకమ్మ చరిత్ర



**పురాణ కథలు:**

చరిత్ర పుటల్లో బతుకమ్మ చరిత్ర కథలు కథలుగా లిఖించబడినది. అనేక పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. బొడ్డెమ్మ కార్యక్రమం. తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు.జేష్టాదేవి, లక్ష్మి దేవీలు ఇరువురు అక్కాచెల్లెళ్లు, ఎవరిని ముందు పూజించలో అనే సంధిగ్ధం లో వాగ్వదానికి దిగారు. అక్క జేష్ట దేవి పెద్దది కావునా వారినే పూజించాలని నిర్ణయించడం జరిగింది.పుట్టమన్ను తో బొడ్డెమ్మను తయారుచేసి పసుపు కుంకుమ వేసి వెంపలి కొమ్మను మధ్యలో ఉంచి ఆడపడుచులు కోలాటాలతో అంగరంగ వైభవం గా జరుపుకుంటారు.తొమ్మిది రోజుల మరునాడు పేత్రమవశ్య నాడు చెల్లెలు లక్ష్మి దేవి (బతుకమ్మ) పండుగ మొదలై తొమ్మిది రోజుల పాటు నిర్వహించుకుంటారు .బొడ్డెమ్మ ను పూజించడం కాలక్రమేణా ఈ కార్యక్రమం మరుగున పడిన ఇప్పుడిప్పుడే కొన్ని ప్రదేశాలలో చరిత్రను తెలుసుకుని మళ్ళీ నిర్వహించుకుంటున్నారు.పువ్వులను పూజించే సంప్రదాయ బతుకమ్మ పండుగను, ముఖ్యంగా తెలంగాణ సంస్కృతిని, ప్రకృతితో మానవుల అనుబంధాన్ని సూచించడానికి ఉపయోగించే అందమైన పండుగగా, పూల పండుగగా 'పూల సింగిడి' అనే పదబంధం వర్ణిస్తుంది. ఈ పండుగలో తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పువ్వులను ఒకచోట చేర్చి, వాటిని అందంగా అమర్చి బతుకమ్మను తయారు చేస్తారు, ఇది ప్రకృతి సౌందర్యాన్ని, పండుగ విశిష్టతను తెలియజేస్తుంది.

**ప్రకృతికి మానవునికి అవినాభావ సంబంధం:**

బతుకమ్మ' అంటే 'బతికిఉండు తల్లి' అని అర్థం, ఇది తెలంగాణ రాష్ట్ర పండుగలలో అతిముఖ్యమైన పండుగ.పంచభూతాలు మానవుల మధ్య అవినాభావ సంబంధాన్ని తెలియజేసే ప్రకృతి పండుగ.

**పూలతో అలంకరణ:** ఈ పండుగలో స్థానికంగా పెరిగే గునుగు, తంగేడు, బంతి, చామంతి వంటి అనేక రకాల పువ్వులను ఉపయోగిస్తారు. ఈ పువ్వులను ఒకచోట చేర్చి, వాటిని అందంగా పేర్చుతారు.తెలంగాణకు ప్రత్యేకం.పుడమి పులకరించు పూలజాతర.

**తొమ్మిది రోజుల పండుగ:** తెలంగాణకు ప్రత్యేకం పుడమి పులకరించు పూల జాతర బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు జరుగుతుంది. ప్రతిరోజు ఒక రకమైన నైవే ద్యాన్ని గౌరమ్మకు సమర్పిస్తారు. ప్రకృతి పూల సింగిడి': ఈ పదబంధం బతుకమ్మ పండుగ యొక్క అందమైన పూల కూర్పును సూచిస్తుంది.((బతుకమ్మ పూల సింగిడి' అనేది కేవ లం పువ్వులతో అలంకరిం చిన బతుకమ్మనే కాకుం డా, తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న గౌర వాన్ని, సంప్రదాయాలను, ఆ పండుగతో ముడిపడి ఉన్న ఆనందాన్ని, సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

**ప్రకృతి పూల సోయగం ..బతుకమ్మ**

ప్రకృతి పూల సోయగం బతుకమ్మ పం డగలో ప్రథమ స్థానం పూలదే. ఏటి గట్లపై, పొలం గట్లపై చెరువు కుంటలు వాగుల్లో విరబూసిన అచ్చమైన పల్లె పూలే బతుకమ్మలో అందంగా ఒదిగిపోతాయి. రంగురంగుల హరివిల్లులా పరుచుకుంటాయి. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పువ్వుతో.. తీరు తీరున బంగారు బతుకమ్మను అలంకరిస్తారు. తంగేడు, బంతిపూలు, చేను చెలకలలో పెరిగే గునుగుపూలు, పట్టుకుచ్చులు, ముళ్ళకంచెలపై కనిపించే కట్లపూలు, పెరట్లో పెరిగే మందారాలు, గన్నేరు.. గుమ్మడి.. ఒక్కటేమిటి ఎన్నో రకాల పూలు బతుకమ్మలో కొలువవుతాయి. అందుకే ఈ పండగ ప్రకృతిని ఆరాధించే చిహ్నంగా కీర్తిపొందుతోంది.

**ప్రకృతి రమణీయత.పూల విశిష్టత .**

తంగేడు, గునుగు, పసుపు ముద్ద ఇలా ఇవన్నీ కూడా ఔషధ గుణాలు కలవి. నీటిని శుద్ధి చేసేందుకు ఉపయోగపడతాయని ప్రజల నమ్మకం. తెల్లవా రుజామునే సేకరించిన పూలన్నింటిని ఇత్తడి తాంబూలంలోనో, మేదరి సిబ్బిలోనో పేరుస్తారు. అయితే బతుకమ్మను తయారు చేయడంలో మహిళల సృజనాత్మకత కనబడుతుంది. అరచేతిలో పట్టుకునే బతుకమ్మను మొద లుకుని ఆరడుగుల బతుకమ్మ వరకు తయారు చేస్తారు. పసుపుతో చేసిన గౌరమ్మతో బతుకమ్మను అలంకరించగానే ఆ అందం మరింత రెట్టింపవుతుంది.

**తీరొక్క పూలు.. ఔషధాలకు నెలవు:**
**తెలంగాణ బతుకు పండుగ బతుకమ్మ.**

విరుల సౌరభంతో పుడమి తల్లి పులకించే ఈ వేడుకలో ఎన్నో విశేషాలు దాగున్నాయి. ప్రకృతి పూల పరిమళంతో బతుకమ్మ వికసిస్తుంది. తంగేడు పరిమళం,గునుగులోని సోగసు,కట్లపూల సోయగం ఒకే దగ్గర కనిపించే అరుదైన అద్భుతం బతుకమ్మ. తీరొక్క పూలతో అందంగా రూపుదిద్దుకునే బతుకమ్మలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ప్రకృతి పూజకు నిదర్శనం బతుకమ్మ.9 రోజుల పాటు ప్రకృతి పూలతో సాగే పండుగ బతుకమ్మ. బతుకమ్మలో వాడే పూలలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. హానికారక క్రిముల నాశనంతో ఈ పూలు ముందువరుసలో ఉంటాయి. దీర్ఘకాలిక వ్యాధులను దరిచేరనీయవు.

**మూల వ్యాధులకు తంగేడు పూలు:**

బతుకమ్మలో ముందువరుసలో ఉండేవి తంగేడు పూలు. సెప్టెంబర్,అక్టోబర్ మాసాల్లో మాత్రమే లభించే తంగేడు.పసిడి వర్ణంలో వెలిగిపోతుంటాయి. ఈ పూలకు ఔషధ గుణాలు ఎక్కువే.మరిగించిన తంగేడు పూలు మూల వ్యాధులు జ్వరం,చక్కెర వ్యాధి,మలబద్ధకానికి చక్కని ఔషధం. ఎండిన పూలు,మొగ్గలను మరిగించి టీ చేసుకుని తాగవచ్చు.

**గునుగు పూలు ఔషధాల రారాజు.**

గునుగు పూలకు ఔషధాల రారాజు గా విశేషచరిత్ర ఉంది. ఇవి రక్త స్రావాన్ని నివారిస్తాయి. పరాన్న జీవులను దరిచేరనీయవు. గునుగు గింజలు రక్త విరోచనాలు,అతిసార వ్యాధులకు దివ్యాఔషధం. కంటి వ్యాధులు,శుక్లాలకు గునుగుపువ్వు చక్కని విరుగుడు.రక్తపోటును అదుపులో ఉంచటంలో దీనికి మరేది సాటిరాదు.

**పరిచయం అక్కర లేని పండుగ:**

బతుకమ్మ పండుగ గురించి ప్రత్యేకించి పరిచయం చేయక్కర్లేదు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఇది. ఈ పండుగను తొమ్మిది రోజులు పాటు అత్యంత ఘనంగా జరుపుతారు. ఈ సంవత్సరం బతుకమ్మ పండుగ ఎప్పుడు వస్తోంది? తేదీలతో పాటు ఏ రోజు ఏ బతుకమ్మను ఆరాధించాలి

**పండుగ ప్రారంభం ఇలా:** మహాలయ అమావాస్య నుంచి మొదలు ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ మహాలయ అమావాస్య నుంచి మొదలవుతుంది. తొమ్మిది రోజులు పాటు ఘనంగా ఈ పండుగను జరుపుతారు. ఏ రోజున, ఏ రూపంలో బతుకమ్మను ఆరాధించాలి?వంటి విషయాలను ఇప్పుడే తెలుసుకుందాం.

**తొమ్మిది రోజులు తొమ్మిది రకాలు:తొమ్మిది నైవేద్యాలు:**
**బతుకమ్మ పండుగ :**

**1.ఎంగిలిపూల బతుకమ్మ :**

మహాలయ అమావాస్య నుంచి పండుగ మొదలవుతుంది. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను జరుపుకోవాలి. ఎంగిలిపూల బతుకమ్మ అంటే బతుకమ్మను తయారు చేయడానికి వాడే పూలను ముందు రోజు తెచ్చుకొని వాడిపోకుండా నీళ్ల వేసి, తర్వాత రోజు బతుకమ్మను పేరుస్తారు.అందుకే ఎంగిలి పూల బతుకమ్మ అని పేరు వచ్చింది. మొదటి రోజు పూర్వీకులకు అన్నదానం చేస్తారు. ఆ తర్వాత బతుకమ్మను పేరుస్తారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజు వాయినంగా తమలపాకులు, తులసి ఆకులను ఇస్తారు. బియ్యం, నువ్వులు, బియ్యం పిండిని అమ్మవారికి నైవేద్యంగా పెడతారు.

**2.అటుకుల బతుకమ్మ:**

రెండవ రోజు అంటే ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు అటుకుల బతుకమ్మను జరుపుతారు. పూలన్నీ తెచ్చి బతుకమ్మను పేర్చుతారు. అటుకుల బతుకమ్మ పండుగ నాడు బెల్లం, అటుకులను నైవేద్యంగా పెడతారు.

**3.ముద్దపప్పు బతుకమ్మ:**

మూడవ రోజున ముద్దపప్పు బతుకమ్మను పూజిస్తారు. ఈరోజు ముద్దపప్పు, పాలు, బెల్లాన్ని నైవేద్యంగా పెడతారు. మూడంతరాల్లో వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. ఆ తర్వాత మహిళలు ఆడుకుని చెరువులో బతుకమ్మను వేసి వచ్చేస్తారు.

**4.నానబెట్టిన బియ్యం బతుకమ్మ:**

నాలుగవ రోజున నానబెట్టిన బియ్యం బతుకమ్మను జరుపుతారు. తంగేడు పూలు, గునుగు పూలతో నాలుగంతరాల్లో బతుకమ్మను పేర్చి అలంకరిస్తారు. నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లాన్ని నైవేద్యంగా పెడతారు.

**5.అట్ల బతుకమ్మ:**

ఐదవ రోజున అట్ల బతుకమ్మను జరుపుతారు. తంగేడు పూలు, చామంతి పూలు, గునుగు పూలు, మందారం పూలు, గుమ్మడి పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఆ రోజు గోధుమ అట్లు లేదా దోసెలను నైవేద్యంగా పెడతారు.

**6.అలిగిన బతుకమ్మ:**

ఆరవ రోజున అలిగిన బతుకమ్మను జరుపుతారు. ఈరోజు గౌరీ దేవి బాధపడ్డారని అంటారు. అమ్మవారు అలిగి ఏమి తినరట. అందుకే నైవేద్యం పెట్టరు.

**7.వేపకాయల బతుకమ్మ:**

ఏడవ రోజున వేపకాయల బతుకమ్మను జరుపుతారు. తంగేడు పూలు, గునుగు పూలు, చామంతి పూలు, గులాబీ పూలతో ఏడంతరాలుగా పేర్చి బతుకమ్మను అలంకరిస్తారు. ఆ తర్వాత మహిళలు బతుకమ్మ ఆడి, చెరువులో బతుకమ్మను వదిలేస్తారు. బియ్యం పిండిని వేప పండ్ల ఆకారంలో తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా పెడతారు.

**8.వెన్న ముద్దల బతుకమ్మ:**

ఎనిమిదవ రోజున వెన్న ముద్దల బతుకమ్మ. నువ్వులు, వెన్న, నెయ్యి, బెల్లాన్ని నైవేద్యంగా పెడతారు. గునుగు పూలు, తంగేడు పూలు, చామంతి పూలు, గులాబీ పూలతో బతుకమ్మను పేర్చి అలంకరిస్తారు.

**9.సద్దుల బతుకమ్మ:**

ఆఖరి రోజున సద్దుల బతుకమ్మను జరుపుతారు. పెద్ద బతుకమ్మతో పాటు చిన్న గౌరమ్మను కూడా తయారు చేస్తారు. ఆఖరి రోజున ఆడవారందరూ చీకటి పడేదాకా బతుకమ్మ ఆడుతారు. ఐదు రకాల నైవేద్యాలను బతుకమ్మకు సమర్పిస్తారు. చింతపండు పులిహోర, నిమ్మకాయ పులిహోర, పెరుగు అన్నం, కొబ్బరి అన్నం, నువ్వుల సద్ది వంటివి తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.ఈ పాటల వల్ల ప్రజల జీవన విధానాలు, గుణగణాలు, వారిలోని రాగద్వేషాలు, చరిత్ర, పురాణాలలోని ఘట్టాలు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

బతుకమ్మ పండుగలో సమాజానికి ఉపయోగపడే ఎన్నో గొప్ప విషయాలు మనుషుల జీవన శైలిని తెలిపే ఆచార వ్యవహారాలు సమైక్యత, మానవ సంబంధ బాంధవ్యాలు, ఆరోగ్య రహస్యాలులాంటి ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. జీవనవేదంగా బతుకమ్మను తెలంగాణ ప్రజలేగాక దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారందరూ జరుపుకోవడం వలన ఇది అత్యంత ప్రసిద్ధి పొంది, సంప్రదాయాత్మకమై మానవాళికి సందేశాత్మకంగా విరాజిల్లుతుంది.

# ముందస్తు అక్రమ అరెస్టులు పిరికిపంద చర్య



## అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

గణపురం రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: టేకుమట్ల బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య అని బి.ఆర్.ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ టేకుమట్ల లో అక్రమంగా అరెస్టు చేసిన బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.టేకుమట్ల లో అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కు పిలుపునిస్తే అప్రజాస్వామ్యంగా,అక్రమంగా బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు గణపురం మండల కేంద్రంలో ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహరావు మాట్లాడుతూ టేకుమట్ల లో మా పార్టీ నాయకులను, కార్య కర్తను అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే,వారి ప్రభుత్వం చేసే అక్రమ ఇసుక రవాణాలను చూడలేక అధికార పార్టీ నాయకులే రోడ్డెక్కి ధర్నా చేయడం నిజంగా సిగ్గు చేటని, ఇక్కడ ఎమ్మెల్యే ఎంత అవినీతిపరుడో, ఈ ప్రభుత్వం ఎంత అవినీతి ప్రభుత్వమో తెలుస్తుందన్నారు. ఈ ప్రభుత్వం పాలన చేతకాక రైతులను విద్యార్థులను పేద బడుగు బలహీన వర్గాలను ఎంతగా బాధిస్తుందో ఈనాటి పరిస్థితులను చూస్తే తెలుస్తుందని టేకుమట్ల లో అధికార పార్టీ ధర్నా ఒక డ్రామాన లేక అక్రమ ఇసుక రవాణాలో స్థానిక ఎమ్మెల్యే కు వాటాలో తేడాలు రావడం వల్ల ఎమ్మెల్యేనే వాళ్ళ నాయకులతో ధర్నా చేయించడా అని ప్రశ్నించారు. అదే అక్రమఇసుక రవాణా అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు పిలుపునివ్వడంతో స్థానిక ఎమ్మెల్యే పోలీస్ ల సహాయం తో మా బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వాళ్ళు ఇంటి వద్దకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే కార్యక్రమాలను పోలీసుల సహాయంతో ఈ ప్రభుత్వం అణిచివేయాలని చూస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, డాక్టర్ గంజి కన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాసరావు,నాయకులు అంకం రాజు,మల్లేష్, రాంనర్సింహారావు,వైనాలా వెంకటేష్,మామిళ్ళ సాంబయ్య,మార్త శ్రీనివాస్, గండు శ్రీధర్,తోట్ల రాజగోళ్ళ, బొట్ల స్వామి,మధు,సింహాచలం,యాత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, పాశికంటి రామకృష్ణ,వీసం భరత్ రెడ్డి, ఇమ్రాన్, మార్క సాయి గౌడ్, మామిడి రమేష్, వాజిత్, చక్రి, పూజారి సాయి గౌతమ్, మీనుగు అశోక్, జంజర్ల రాకేష్, మామిడి సాయి,అరెల్లి అభి,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులను పూజించే గొప్ప సాంస్కృతి మనది

## శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్

గణపురం రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: పువ్వులను పూజించే గొప్ప సాంస్క ృతి తెలంగాణ ప్రజలదని శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని తరగతుల విద్యార్థినిలు సాంప్రదాయబద్ధమైన దుస్తులను ధరించి ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో వేడుకలు



నిర్వహించారు. అనంతరం సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని భావితరాలకు మన సంస్క ృతి సంప్రదాయాలు తెలిపేందుకే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.







## అరకొర వసతుల నడుమ పెట్రోల్ బంక్

### త్రాగునీరు,మరుగుదొడ్లు లేక వాహనదారుల ఇబ్బందులు

### పనిచేయని ఇన్వెటర్,

తాడ్వాయి సెప్టెంబర్ 20మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని గంగారంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు పూర్తిగా అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతుంది.పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు నిత్యం తాడ్వాయి ,కాటాపురం ,కర్క గూడెం ,బయ్యారం ,భద్రాచలం మీదుగా నిత్యం వెళుతుంటారు. వాహనదారులకు కావలసిన సౌకర్యాలు పెట్రోల్ బంకులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు.పెట్రోల్ కోసం నిత్యం వస్తుంటారు.బంకులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీరు,మరుగుదొడ్లు, ఇన్వెటర్,గాలి పంపు, టాప్,ఫర్నిచర్,లేకపోవడంతో బంకులో పనిచేసే సిబ్బంది సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**జిసిసి మేనేజర్ వాణి .** పెట్రోల్ బంకులో ఇబ్బంది పడుతున్నది వాస్తవమే త్వరలో కనీస సౌకర్యాలు గుర్తించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని ఆమె తెలిపారు.

### నేడు అనసూయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## ఉచిత మెగా వైద్య శిబిరం

### ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ పటేల్



మల్హార్, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హను మాన్ సెంటర్లో నేడు ఆదివారం చంద్రుపట్ల అనసూయమ్మ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో, రెనే హాస్పిటల్ మంథిని, రుద్ర సత్యంబాబు పిల్లల హాస్పిటల్ గోదావరిఖని సహకారం తో తాడిచెర్ల హనుమాన్ జంక్షన్ అంగడి బజార్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అనసూయమ్మ ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ పటేల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా అనసూయమ్మ చారిటెబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరు కానున్నారని అలాగే ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సత్యం బాబు ఎంబిబిఎస్ డిసిహెచ్, డాక్టర్ వి లక్ష్మి నారాయణ ఎంబిబిఎస్ జనరల్ ఫిజీషియన్ పాల్గొననున్నట్లు తెలిపారు. వైరల్ జ్వరాలు,జనరల్ వ్యాధుల మరియు బీపీ,షుగర్,ఇసిజి వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తాడిచర్ల, తో పాటు చుట్టుపక్కల మారుమూల ప్రాంతాలప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## తాడిచర్ల అంగన్వాడీ లో పోషన్ మహా

### సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి



మల్హార్,సెప్టెంబర్20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని 7వ అంగన్వాడీ కేంద్రం లో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు శనివారం పోషన్ మహా కార్యక్రమాన్ని నిర్వహించమని సూపర్వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ లకు, బాలింతలకు పోషక ఆహారం గురించి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహనా కల్పించారు. పోషక ఆహారం గురించి తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఫ్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ జయప్రద, గర్భిణీ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచేలా తల్లిదండ్రులు పాటు పడాలి




### పేరెంట్స్ కమిటీ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి

చిట్యాల, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్: కళాశాలకు వచ్చే విద్యార్థుల హాజరు శాతం పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యార్థుల హాజరు శాతం మెరుగుదల కోసం ఫేస్ రీడింగ్ సిస్టం ద్వారా మొబైల్ ఫోన్ కి విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్ వస్తుందన్నారు. సీసీ కెమెరాల పర్య వేక్షణ, ఫిజిక్స్ వాళ్ళ ఖాన్ అకాడమీ ద్వారా ఎంసెట్ జేఈఈ నీట్, కోచింగ్, క్లాట్ క్లాసులు నిర్వహణ జరుగు తుందన్నారు. కళాశాలలో విద్యార్థులకు జరుగుతున్న క్లాసులు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వ్యవస్థలో వచ్చిన మార్పులు, స్పోర్టర్స్ కు కేటాయించిన నిధులు మరమ్మత్తులకు వచ్చిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీచే వచ్చిన నిధుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో జరిగే క్లాసుల పని తీరు లెక్చరర్ల అంకితభావం పట్టుదల కృషి విద్యార్థుల పట్ల




కళాశాల చూపుతున్న శ్రద్ధ పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ బాలకృష్ణ, యుగంధర్, కర్ణాజి, శ్రీను, బి రమేష్, జీ రమేష్, పి ఉమా, జి ఉమా, సురేష్, రాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశంపాల్గొన్న గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ హరికిషన్

కమలాపూర్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ హరికిషన్ పాల్గొని మాట్లాడారు. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను త్వరిత గతిన పూర్తిచేయాలని, ఇంటి నిర్మాణాన్ని బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆ తర్వాత లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని ఇదేవిధంగా నిర్మాణ దశలను బట్టి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిర్మించుకుంటూ వాటి ఫోటోలను యాప్ లో అప్ లోడ్ చేసి ఆ తర్వాత బిల్లును పొందాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతి సోమవారం ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేసిన లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుందని అన్నారు. కమలాపూర్, గూడూరు, మర్రిపల్లిగూడెంలలో నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను స్థలములేని నిరుపేదలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం కేటాయించుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి హాజరైన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయడానికి అధికారులందరూ చురుకుగా పనిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కమలాపూర్ మండలాన్ని ముందు వరుసలో నిలపాలని అధికారులను ఆమె కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గుండె బాబు, హౌసింగ్ డిఈ రవీందర్, హౌసింగ్ ఏఈ హరిహరన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం

# దివ్యాంగుల పెన్షన్ పెంచాలి

### మంతెన చిరంజీవి మాదిగ

కాటారం, సెప్టెంబర్ 20, మేజర్ సూర్య న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్ పెంచాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కాటారం మండలానికి చెందిన వికలాంగులు, వృద్ధులు వితంతువులు ఆయా గ్రామపంచాయతీలను ముట్టిడించారు.ఈ సందర్భంగా కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్ర గ్రామపంచాయతీతో పాటు దేవరంపల్లి, ఒడిపిలవంచ గంగారం, గూడూరు, దామరకుంట,తదితర గ్రామపంచాయతీలను ముట్టడించి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల సమాజంలో వికలాంగులు, వృద్ధులు,వితంతువుల బ్రతుకులు దుర్భరంగా మారాయని వెంటనే పింఛన్లు పెంచి వారిని ఆదుకోవాలని చిరంజీవి మాదిగ సూచించారు. లేనిపక్షంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో వారి ఓట్లతో తగిన గుణపాఠం చెబుతామని చిరంజీవి మాదిగ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు శంకరన్న, జంగిల్ శ్రీనివాస్, రాజు, దేవరాజు, మహేష్ పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



మల్హార్, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని శ్రీ వాగ్దేవి విద్యాలయంలో శనివారం విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్స్ కొలిపాక రాజుకుమార్, బూడిద సదానందం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాల్లు, చిన్నారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

### టేకుమట్లలో ఉద్రిక్త వాతావరణం

### బిఆర్ఎస్ నిరసనను భగ్నం చేసిన పోలీసులు

### కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్టులు

టేకుమట్ల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని విషయం తెలుసుకున్న పోలీసులు కాంగ్రెస్ నాయకుల ను హౌస్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా టేకుమట్లలో శనివారం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్నారనే విశ్వాసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం తెల్లవారుజామున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ తో పాటు ముఖ్య నాయకులందరినీ స్థానిక ఎస్ ఐ  దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టులు చేశారు. విషయం తెలుసుకున్న మరికొంతమంది బిఆర్ఎస్ శ్రేణులు ఎలాగైనా నిరసన కార్యక్రమాన్ని పూర్తి చేసి తీరాలనే ఉద్దేశంతో ఉన్నారని సమాచారంతో మండల కేంద్రంలోని చౌరస్తాలో పోలీస్ పహారా నిర్వహించారు. శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అక్రమ ఇసుక రవాణా ధర్నా రాస్తారోకోను ఉద్దేశించి ఎట్లాగైనా నిరసన కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో మరికొందరు బి ఆర్ ఎస్ శ్రేణులు టేకుమట్ల చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నినాదాలు చేస్తూ ప్రధాన రహదారి పైకి వచ్చారు. అది గమనించిన పోలీసులు నిరసన కార్యక్రమం చేయకుండా అడ్డుకొని, వారు నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేశారు.వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి,



మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, సోమనాపల్లి మాజీ సర్పంచ్ ఉద్యమారీ మహేష్ యాదవ్, దుబ్యాల మాజీ సర్పంచ్ బిళ్ళ కంటి ఉమేందర్రావు, బి ఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మండల అధ్యక్షులు ఎండి అక్రమ్, మారం లింగారెడ్డి, గువ్వాడ లక్ష్మణ్, ఏంపేడు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య,  వెల్లంపల్లి మాజీ సర్పంచ్ ఓరుగంటి సధాకర్ గౌడ్, కుందనపల్లి మాజీ సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య, బి ఆర్ఎస్ యూత్ నాయకులు మచ్చ శ్రీకాంత్, గిరవెన భాస్కర్, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, టిఆర్ఎస్ మండల నాయకులు సాద మహేందర్, వాసాల రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

చిట్యాల, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులతో బతుకమ్మ సంబరాలను నిర్వహించినట్లు ఎంఈఓ కోడెపాక రఘుపతి  తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఆలరించారు. అనంతరం ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు





జరుపుకుంటామని అన్నారు. విద్యార్థులతో ఎంఈఓ రఘుపతి  బతుకమ్మ బతుకమ్మ సంబరాలలో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, బుర్ర సదయ్య, బొమ్మ రాజమౌళి, నీలిమారెడ్డి,  కుచనపల్లి శ్రీనివాస్, మురిశెట్టి సుజాత, సరళ దేవి, విజయలక్ష్మి, కల్పన, గడ్డం శంకర్, మౌనిక, సుదామంద సాంబమూర్తి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి

## - ఆరోగ్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
## - స్త్రీ శరీరం ఒక పవిత్రమైన ఆలయం వైద్యాధికారి డాక్టర్ కవిత



దంతాలపల్లి,సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): మహిళా ఆరోగ్యంతోనే శక్తివంతమైన కుటుంబం సాధ్యమవుతుందని దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు.శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి శాశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని,ఇంటి ఇల్లాలి ఆరోగ్యం ఆ కుటుంబం సంపద అన్నారు.మహిళలు ఆరోగ్యంగా ఉంటే వారు తమ కుటుంబంతోపాటు, గ్రామం,దేశం అభివృద్ధి చెందుతుందన అన్నారు.వైద్య శిబిరంలో మహిళలలో సంభవించే గర్భకోశ,వివిధ రకాల వ్యాధులకు గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి మేడం 57 మంది మహిళలకు పరీక్షలు చేసి అవసరమైన మహిళలను చికిత్సల కొరకు జిజిహెచ్ మహబూబాబాద్ హాస్పిటల్కు పోవాలని సూచించడంతో పాటు మందులు పంపిణీ చేశారు.వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాస్, సిహెచ్ఓ జన్ను సంజీవరావు,హెల్త్ సూపర్వైజర్స్ మంగమ్మ, సుజాత,భీమా నాయక్,చలపతిరావు, సుభద్ర, సంధ్య,కృష్ణవేణి, ఆశా వర్కర్లు ఉమా, సమత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా బతుకమ్మ...





**లింగాలఘనపురం సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య :** లింగాలఘనపురం మండలం లోని ప్రాథమిక పాఠశాలలో దసరా బతుకమ్మ పడుగలను పురస్కరించుకొని హెడ్మాస్టర్ మార్త అధ్యక్షతన బతుకమ్మ పండుగని విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఇట్టి ఉత్సవంలో భాగంగా హెడ్మాస్టర్ బతుకమ్మ పండుగ లో ఆక్టివ్ గా పాటిస్పేట్ చేసిన పేరెంట్స్ కి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పాఠశాలలో చదివే పిల్లలకు తన సొంత ఖర్చులతో త్రాగునీరు అందిస్తున్న గట్టగల్ల యాకయ్య ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లితండ్రులు బోయిని రమేష్, బొయిని కవిత, ముసుగు రమాదేవి బొయిన వరలక్ష్మి, కెమిడి పద్మ, మహేశ్వరం భారతి, ఉపాధ్యాయులు రమాదేవి, జ్యోతిర్మయి, రాణి, మా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులకై విరాళం



లింగాలఘనపురం సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య): లింగాలఘనపురం మండలం జిడికల్ నుంచి జనగామ వయా కళ్లెం రోడ్డు తాత్కాలిక రోడ్డు మరమ్మత్తులకై కళ్లెం ఆటో యూనియన్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు పదివేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# అక్షర సేవా పురస్కార గ్రహీత డాక్టర్ వేముల సదానందం

## - కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానం

జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ ):- ఇటీవల జనగామ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును అక్షర సేవా పురస్కారాన్ని స్వీకరించిన ఉపాధ్యాయులు, కవి డాక్టర్ వేముల సదానందంను శనివారం జనగామ జ్యోతి నగర్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానించింది.ఐక్యవేదిక బాధ్యులు పలువురు మాట్లాడుతూ కళా,సాహితి,విద్యారంగంలో విశేషమైన సేవలు అందిస్తూ ఉత్తమ సేవాసుగుణం కలిగిన సదానందం అభినందనీయులని అన్నారు. సదానందం సేవాతత్పరతను నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లుట్ల రవీందర్ రావు గుర్తించి అక్షర సేవా పురస్కారంతో సత్కరించడం హర్షదాయకమన్నారు. ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థ కార్యక్రమాల్లో చక్కని గాత్రంతో అర్థవంతమైన వ్యాఖ్యానం చేయడంలో సదానందం దిట్ట అని కొనియాడారు. ఇలాంటి పురస్కారాలు మరిన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, చిలుమోజు సాయికిరణ్, రంగరాజు ప్రసాద్, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పైనే వైద్యం

## - ఔదార్యాన్ని చూపిన డాక్టర్ అభిలాష్ సి ఎస్, మాచర్ల భిక్షపతి

లింగాలఘనపురం సెప్టెంబర్ 20 ( మేజర్ న్యూస్ సూర్య ) : లింగాలఘనపురం



మండలం నెల్లుట్ల ఓవర్ బ్రిడ్జి మీద శనివారం సాయంత్రం అనుకోకుండా జరిగిన ప్రమాదం లో వైట్ల రాజు పాలకుర్తి క్షతగాత్రులకి రోడ్డు మీదనే ప్రాథమిక చికిత్స చేసి కుట్లు వేసి తన యొక్క ఔదర్యాన్ని చూపిన డాక్టర్ అభిలాష్ సి ఎస్ నెల్లుట్ల బ్రిడ్జి మీద ప్రమాదం జరిగిన వెంటనే అటుగా వెళుతున్న ఆయుష్మాన్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ అభిలాష్ సి ఎస్,మరియు మాచర్ల బిక్షపతి ఆ ప్రమాదాన్ని గమనించి వెంటనే వారు కారు నుంచి దిగి వారికి ప్రాథమిక చికిత్స అందించి ఎక్కడైతే గాయం జరిగిందో అక్కడ రక్తస్రావం జరుగుతుంటే వెంటనే తన కారులో ఉన్న ప్రాథమిక కిట్ తీసుకొని కుట్లు వేసి ప్రాణాపాయం నుండి కాపాడిన సంఘటన ఈరోజు సాయంత్రం జనగామ నందు జరిగింది. ఈ విధంగా చేసిన వెంటనే రోడ్డు మీద ఉన్న ప్రజలు అటుగా వెళుతున్న ప్రజలందరూ ఈ యొక్క సన్నివేశాన్ని చూసి ప్రతి ఒక్కరు డాక్టర్లన్నీ అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టూ వీలర్ త్రీ వీలర్ ఫోర్ వీలర్ ఎవరైనా సరే వారి యొక్క వాహనం నందు ప్రాథమిక కిట్టు కచ్చితంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలియజేయడం జరిగింది.



# పెన్షన్ పెంపు కోసం వినతిపత్రాల సమర్పణ



ఆత్మకూరు సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం చౌళ్ళ పెల్లి, , నీరుకుళ్ళ అక్కంపేట పంచాయతీ కార్యదర్శులకు వికలాంగుల పెన్షన్ను రూ.6,000కు, చేయూత పెన్షన్ను రూ.4,000కు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యాచరణలో భాగంగా శనివారం ఆత్మకూరు మండలం పరిధిలోని పెద్దాపురం ,నీరుకుళ్ళ, చౌళ్ళపల్లి ,అక్కంపేట గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని విహెచ్పిఎస్, సిపిహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ, విహెచ్పిఎస్ మండల కన్వీనర్ అర్రం చిరంజీవి, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు అర్రం సుధాకర్ మాదిగ, వీహెచ్పిఎస్ పెద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దూజ్ రాజమౌళి, అక్కంపేట్ గ్రామ కమిటీ అధ్యక్షులు సిలువేరు రాజయ్య, పెద్దాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్కటి అనిల్ మాదిగ ,పెండెల భిక్షపతి, విహెచ్పిఎస్ నాయకులు చానగొండ రమేష్, మానగాని కుమారస్వామి, వనపర్తి రాజు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

### - వి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్



దేవరుప్పుల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): వికలాంగులకు, ఆసరా పెన్షన్ దారులకు ఇచ్చిన ఎన్నికల హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ స్వామి నాయక్ అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ పంచాయితీల ఎదుట వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టి పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు. అందులో భాగంగానే మండలంలోని ధారావత్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో వికలాంగులకు, ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని విస్మరించారని, ఇప్పటికైనా ప్రభుత్వం హామీని అమలు చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారులు ధరావత్ రాజు రామి భూక్యా మెయి బాలమ్మ పూలమ్మ పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

### - చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడిన ఉపాధ్యాయులు

నెల్లికుదురు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంస్కృతి సంప్రదాయాలతో కూడిన పండుగలలో బతుకమ్మ పండుగప్రత్యేకమైనది. శనివారం మండలంలోని ఆలేరు జడ్పీఎస్ఎస్, నైనాల ఎంపియుపిఎస్, మండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్,ఆదర్శ





పాఠశాలల్లో మునిగల వేడు జడ్పీహెచ్ఎస్, నరసింహులగూడెం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బతుకమ్మలు పేర్చి, కోలాటాలు ఆడుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ లుఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ కవిత,సంజీవరావు,గొట్టిముక్కుల ఆది రెడ్డి,ఉపేందర్ రావ్,పద్మావతి,భిక్షపతి,కే బిక్షపతి,నరసయ్య, జయప్రకాష్, హరీష్,మోహన్ బాబు, ప్రవంతి,సునీత, మహేష్, లక్ష్మీ ప్రసన్న, అనితదేవి, ఎండి ఇమామ్, స్వప్న,వనిత, ఉష, అనిత,షైనా, వాజిత, రవళి, భవాని, మండలరాజు,హరినాథ్,బి శ్రీనివాస్, సుకన్య, రమేష్,వీరేందర్,సంఘ శ్రీనివాస్, సయ్యద్, మమత,నవ్య మోహినమ్మ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం



పాలకుర్తి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయ ంలో శుక్రవారం చండి కాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## షావలిన్ కుంగ్ ఫూ ది వరల్డ్ సంస్థకు కొత్త చీఫ్ ఆర్గనైజర్



పాలకుర్తి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) షావలిన్ కుంగ్ ఫూ ది వరల్డ్ సంస్థకు చీటూరి ప్రభాకర్ గారు చీఫ్ ఆర్గనైజర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండలోని డైమండ్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో, సంస్థ ఇండియన్ చీఫ్ మరియు ఎగ్జామినర్ సిపు వేణుగోపాల్ యాదవ్ గారు ప్రభాకర్కు అధికారికంగా సర్టిఫికేట్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ, సంస్థ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి మరియు కుంగ్ ఫూ కళను మరింతమందికి చేరువ చేయడానికి ప్రభాకర్ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ నూతన బాధ్యతతో ప్రభాకర్ సంస్థకు మరింత విలువను తీసుకువస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ లు శివరాజు, సాయి వినీత్, నసీర్, రమేష్ , పరమేష్, పాల్గొన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



పాలకుర్తి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం చెన్నూర్ఉన్నత పాఠశాల లో బతుకమ్మ సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ ప్రారంభించారు.మహిళా ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు బంతి పూలు, గునుగు, తంగేడు పువ్వులతో బతుకమ్మ లను అందంగా పేర్చి, బతుకమ్మ పాటలు, కోలాటం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్ గుప్తా, శోభ, శ్రీహరి, శ్రీష్మ, ఫాతిమా, ప్రతిభ, రాణి, వకుళ, ఉమరాణి, వెంకటేష్, అశోక్, వరలక్ష్మి, చైతన్య,స్వప్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



పాలకుర్తి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీ.రాకేష్ కుమార్ సౌజన్యంతో 100 ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ ,మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సొసైటీలో అక్రమాలు జరిగినట్లు

# నిరూపిస్తే దేనికైనా సిద్ధం

### -మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 20. బయ్యారం రైతు సహకార సంఘంలో 2018 నుండి 2025 వరకు సొసైటీ చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్న నేను నేటి వరకు ఏ అక్రమాలకు పాల్పడలేదని,ఎవరైనా అక్రమాలు నిరూపిస్తే వాటికీ పది రేట్లు చెల్లించడానికి నేను సిద్ధమని మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కోదండరామ ఆలయ ఫంక్షన్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు,సొసైటీ మాజీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ చైర్మన్ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో సొసైటీ సభ్యత్వం 7721 మంది కలిగి ఉన్నారని వారికి ఆరు కోట్ల 50 లక్షల 53వేలు నాబార్డ్ నుంచి డిసిసి ద్వారా 2730 మంది రైతులకు రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు..2019, సంవత్సరంలో సొసైటీలో 9,123 మందికి సభ్యత్వాలు ఉండగా 2500 మంది సాగు రైతులకు 9 కోట్ల,41 లక్షలు వ్యవసాయ రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.మండలంలోని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మొక్కజొన్న కోసం,ధాన్యం కోసం సబ్ సెంటర్ల ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశామని,దానికి సంబంధించిన డబ్బులు కూడా ప్రభుత్వం సుమారు ఆరు లక్షలు రూపాయలు నాకు ఇవ్వలేదని తెలిపారు.బయ్యారం సొసైటీలో 1440 మంది రైతులు రుణాలు పొంది తిరిగి చెల్లించలేక పోవడంతో బకాయిలు పేరు పోయాయి.సొసైటీ పాలకవర్గంలో డైరెక్టర్లు తీసుకున్న అప్పు తిరిగి చెల్లిచలేదని దీనితో డిఫాల్ట్ లిస్టులో పడినా నాపై పత్రికా ముఖంగా విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందని అన్నారు..నాపై ఆరోపణలు చేసే టిఆర్ఎస్,బిజెపి నాయకులు కూడబలుకుకొని ఎమ్మెల్యే పై సోషల్ మీడియాలో పత్రికా సమావేశంలో విమర్శలు చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు.2014-15 సంవత్సరంలో కొత్తపేట గధంపల్లిలోని రైతులు క్రిబ్ కో సంస్థ కృషితో గొడౌన్ నిర్మిస్తే దానికి ఇంటి నెంబరు ఇవ్వకుండా పంచాయతీకీ టాక్సీ వేయకుండా కాలయాపన చేసిన బిఆర్ఎస్ నాయకులు సొసైటీ రైతుల అభివృద్ధి గురించి మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని అన్నారు.ఆనాడు ఎందుకు అడ్డుపడ్డిరని ప్రశ్నించారు.సొసైటీలో రామచంద్రపురం,మిర్యాలపెంట,సబ్ సెంటర్ లకు అనువైన ప్రదేశాలు ఉన్నా వాటికి బిఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులమని అని చెప్పుకుంటూ తిరుగుతున్న వారు అడ్డు పడుతున్నారని విమర్శించారు.సొసైటీలో డెత్ షీట్, షేర్ క్యాపిటల్ అంటే ఇప్పటికీ సొసైటీ రైతులకు డైరెక్టర్లకు చైర్మన్ అయిన నాకు అవగాహన లేదని తెలిపారు.అయినా షేర్ క్యాపిటల్ లో రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేశానని అన్నారు.ఇప్పటికైనా బిఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోని కొంతమందికి నేను గిట్టని వారు వారి పద్ధతి మార్చుకొని,వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని,లేని ఎడల మండలంలోని అఖిలపక్ష పార్టీల సమక్షంలో చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేల్పుల శ్రీనివాస్,తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమణి, నరసయ్య, చాగర్లమూడి భాస్కర్,వెంకటపతి,మంగీలాల్,తొట్టి కృష్ణ,ఆకుల శ్రీనివాస్,రవి,రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

### - బతుకమ్మ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక పిన్సిపాల్ రాపాక విజయ్
### - ఆనందోత్సహాల మధ్య విద్యార్థులు

పాలకుర్తి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ప్రకటించింది. అందులో భాగంగా శనివారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హై స్కూల్లో ముందస్తుగా బతకమ్మ దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో ప్రతి తరగతి నుండి బతుకమ్మను పేర్చి విద్యార్థులు ఉత్సాహంగా సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు బతుకమ్మ యొక్క విశిష్టతను వివరించారు. బతుకమ్మ పండుగలో తంగేడు పూల యొక్క విశిష్టతను వివరిస్తూ బతుకమ్మ పండుగలో బతుకమ్మను అలంకరించడానికి తంగేడు పువ్వులను ప్రధానంగా ఉపయోగిస్తారు. ఈ పండుగలో దీనికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇది ప్రకృతిని, జీవవైవిధ్యాన్ని సూచిస్తుంది.తంగేడు పువ్వు ఆయుర్వేదంలో కూడా చాలా ఉపయోగపడుతుంది. దీనిని డయాబెటిస్, చర్మ వ్యాధులు, మూత్రపిండాల సమస్యల చికిత్సకు వాడతారు. ఈ పువ్వులో యాంటీఆక్సిడెంట్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో సహాయ. పడుతుంది.తంగేడు మొక్క కరువును తట్టుకొని పెరుగుతుంది. ఇది నేల క్షీణతను నివారిస్తుంది. ఇది పర్యావరణ సమతుల్యతకు సహాయపడుతుంది.బతుకమ్మ పండుగ



సమయంలో, తంగేడు పువ్వులు గ్రామాల్లో, పొలాల్లో, అడవుల్లో విరివిగా లభిస్తాయి. మహిళలు ఈ పువ్వులను సేకరించి వాటితో బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. ఈ పువ్వులు లేకపోతే బతుకమ్మ పండుగ అసంపూర్ణంగా భావిస్తారు. బతుకమ్మ పండుగను తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతిష్టగా భావిస్తారని అన్నారు. ముందస్తుగా దసరా సంబరాలను కూడా నిర్వహించారు. రావణాసురుని వధిస్తూ ఇది చెడుపై విజయానికి సంకేతం అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నీలిమ,పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, భాస్కర్, దిలీప్, విజయ్ కుమార్,సురేష్, క్రాంతి కుమార్,నరేష్, హుసెన్,శరత్ రెడ్డి,శైలజ,విజయ,రమ్య, చైతన్య, జయశ్రీ, మౌనిక,అనిత,సంధ్య, రజినీ, రేణుక,అనూష,శిరీష విద్యార్థని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు





జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్):-జనగామ నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామంలోని ఎంపీపీఎస్ బొమ్మకూరు పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలో హాజరైన విద్యార్థుల తల్లులు తమతమ బతుకమ్మలతో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎమ్. రామరాజు మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన సంస్కృతిని, ఆడపిల్లల గౌరవాన్ని ప్రతిబింబించే సాంప్రదాయం. విద్యార్థులు ఈ వేడుకల ద్వారా ఆనందం పొందడంతో పాటు సమాజంలో ఉన్న విలువలను కూడా అలవరచుకోవాలి" అని అన్నారు.రాబోయే సదరు బతుకమ్మ వేడుకల్లో ప్రతిరోజూ బతుకమ్మ యొక్క విశేషతను విద్యార్థులకు వివరించి వారిలో సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలి.పాఠశాల తరఫున బతుకమ్మలతో వచ్చిన విద్యార్థుల తల్లులకు ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ కార్యదర్శి సుజాత, గ్రామ పెద్దలు తిరుపతయ్య, కుమార్, అంగన్వాడి ఉపాధ్యాయులు నాగమణి, ఉమా, హిమబిందు, కృష్ణవేణి, ఆరోగ్య మేరీ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సమన్వయం చేశారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు







లింగాలఘనపురం సెప్టెంబర్ 20,( మేజర్ న్యూస్ సూర్య ) : లింగాలఘనపురం మండల కేంద్రంలోని వడిచెర్ల గ్రామం మై మాస్టర్స్ ప్రైవేటు పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ప్రిన్సిపల్ ఖదీర్ పాషా ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.తెలంగాణ జిల్లాల్లోని ప్రతి పట్టణం, పల్లెల్లో జరగనున్న తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని పిల్లలకు ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణ పై స్థానికులు విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి.ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, చిన్నారులు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ వారికేనా

- ప్రజా సంఘాల జేపీసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్
- బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఇర్సుడ్ల సదానందం
- అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి
- గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్
- సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో ఎం. శ్రీనివాస్ రెడ్డి
- సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేస్తానని హామీ!



ఆత్మకూరు సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పథకాలన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే అమలు చేస్తూ నిరుపేదలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ప్రజాసంఘాల జేపీసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సుడ్ల సదానందం ఆరోపించారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం మరియు ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఇర్సుడ్ల సదానందం మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి,మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, నాయకులు గడ్డం స్వామి, మోరే ఐలయ్యలతో పాటు దరఖాస్తుదారులు మాదాసి బిక్షపతి,గిన్నారపు మైబు,మాదాసి కట్టమల్లు,మాదాసి సారయ్య, గిన్నారపు శ్రీలత,మాదాసి సుమలత, మాదాసి సునీత, మాదాసి ప్రేమ,మాదాసి సుకన్య, మాదాసి స్వప్న, మాదాసి సరిత,మాదాసి అనూష తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



మహబూబాబాద్, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 20.శ్రీ చైతన్య స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బాలికలు సంప్రదాయ దుస్తులను ధరించి,రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో పాటలు పాడుతూ గౌరమ్మ పూజలు జరిపారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో చదువుతోపాటు మన సంస్కృతి,సామాజిక అవగాహన ఆరోగ్య విషయాలు సాంకేతిక విలువలు, నైతిక విలువలు తదితర విషయాలను నేర్పిస్తున్నామన్నారు. సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ముందస్తుగా జరుపుకొని పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశామన్నారు.విద్యార్థులకు,తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బందికి చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీన్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి,ప్రీ ప్రైమరీ ప్రైమరీ ఇన్చార్జిలు షహనాజ్, ప్రవల్లిక, ఏవో సుధాకర్,పిఈటిలు యాకయ్య,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా మట్టి తవ్వకాలు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 20 బయ్యారం మండలకేంద్రంలో శనివారం, ఆదివారం వచ్చిందంటే అక్రమ మట్టి తవ్వకాలు జరిపే వారికీ పండుగే. ఇలా కొంతమంది అక్రమ మట్టి మాఫియా నడిపించే వ్యక్తులు తమ పలుకుపడితో ఎటువంటి మట్టి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా మట్టిని తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.శనివారం ఉదయం నుండి మండలంలోని చర్లపల్లి శివారు ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ప్రక్కన సరిహద్దు ప్రాంతంలో జేసిబి సహాయంతో మట్టిని త్రవ్వుతు ట్రాక్టర్ల ద్వారా మండల కేంద్రంలో నుండి వయా ధమారచెరువు మీదుగా తొలకాలు సాగిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.దీనిపై మండల తహశీల్దారు నాగరాజును వివరణ కొరగా ఇప్పటి వరకు మట్టి తవ్వకాలు ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.పట్టా భూమి అయినా అనుమతి లేకుండా మట్టి తొలకాలు జరిపితే రైతు పట్టా రద్దు చేస్తామని, మట్టి తొలకాలకు ఉపయోగించిన జెసిబి,ట్రాక్టర్లను సిజ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్లోక కిడ్జ్ ప్రైమరీ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్):– జనగామలోని శ్లోక కిడ్జ్ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటా యి. ఈ ఉత్సవంలో చిన్నారులు నవ దుర్గామాత వేషధారణ రావణ దహనం, సీత రామ వేషధారణ ల తో, దుర్గామాత వేషధారణతో అంగ రంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో, బతుక మ్మ ఆటలతో పాఠశాల పండుగ వాతావరణంత కనబడింది .ఈ కార్య క్రమాలను, ఆటపాటలను డైరెక్టర్ బాల్దే గణేష్, కరెస్పాండెంట్ కర్రె సంతోష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దసరా ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సందడిగా ఫ్రెషర్స్ డే వేడుకలు



గార్ల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్( సూర్య ) మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఐ.వి రాజకుమారి అధ్యక్షత వహిస్తూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ప్రథమ సంవత్సరం నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా మంచి స్నేహభావంతో క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను అవలంబించాలని విద్య ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందని విద్య ను ఆయుధంగా ఎంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రియాజ్ పాషా విచ్చేసి విద్యార్థులకి ఆంటీ డ్రగ్స్ ర్యాగింగ్ అంశాలపై సూచనలు చేశారు.సైబర్ నేరాల పట్ల అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎడ్ల అప్పయ్య ధనలక్ష్మి అధ్యాపకులు చాంప్ల రవీందర్ జోగ్య సోమన్న రాంబాబు నాగేశ్వరరావు సుజాత శ్రీనివాస్ రాకేష్ రమణ లకుమాలాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన బందెల రమేష్ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు 5000వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడమే పనిగా పెట్టుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ అతి పేద కుటుంబం అయిన రమేష్ కుటుంభానికి ఇంతకుముందు కూడా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఆర్వీఎం ఆసుపత్రికి వెళ్లి తనవంతుగా ఆర్థిక సాయం అందించాడు మాలాంటి ఎన్నో పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్నందుకు మా కులస్తుల తరపున శివకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు చెవుల నరసయ్య, జవాజి నర్సింలు, బందెల లక్ష్మి పతి,వంగపల్లి అశోక్, చెవుల కుమారస్వామి, జవ్వాజి ఆదినారాయణ, చెవుల ప్రశాంత్, గునుగంటి అశోక్,చెవుల నాగరాజు, చెవుల ప్రవీణ్, శంకరయ్య, చెవుల బాలకిషన్, వీరితోపాటు మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు, బింగి భరత్, ఎంటె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న చలో మానుకోట

**- లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ, సభను జయప్రదం చేయండి**
**- లంబాడీ జేపీసీ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ అజ్మీరా వెంకట్ నాయక్**



గూడూరు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్( సూర్య): శనివారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో చలోమానుకోట లంబాడీల ఆత్మగౌరవ సభ ర్యాలీ సభను విజయవంతం చేయాలని లంబాడి బంజారాలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అజ్మీరా వెంకట్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే లంబాడీలకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నది. అప్పటి బ్రిటిష్, నిజాం పాలన కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారు లంబాడీల చరిత్ర తెలియని కొంతమంది లంబాడీల వ్యతిరేక శక్తులు వారి వ్యక్తిగత స్వార్థం కోసం వారి యొక్క రాజకీయ లబ్ధి కోసం ఉద్దేశపూర్వకంగానే లంబాడీలపై దృశప్రచారం చేస్తున్నారు. లంబాడీల ఆత్మగౌరవాని కించపరుస్తున్నారు. అన్నదమ్ములు లాగా కలిసిమెలిసి ఉన్న లంబాడి, ఆదివాసి గిరిజన సోదరుల మధ్యలో చిచ్చుపెట్టి లేని పోనీ వైరం సృష్టిస్తున్నారని అన్నారు. వారి కుట్రలను తిప్పి కొట్టడానికి, లంబాడీల జీవన విధానాని, లంబాడీల చరిత్రను గిరిజన ఆదివాసి సోదరులతో పాటు యావత్ సమాజానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా పోరాటాల గడ్డ అయిన మానుకోటలో ఈనెల 28వ తేదీన వేల మందితో శాంతియుత ర్యాలీ మరియు సభను ఏర్పాటు చేయబోతున్నాం. ఈ సభకు గూడూరు లో ఉన్న ప్రతి తండా నుండి లంబాడీలు రాజకీయ పార్టీలకు అతీతంగా, వివిధ సంఘాలకు అతీతంగా స్వచ్ఛందంగా కదం తొక్కుతూ తండోపతండాలుగా మానుకోటకు తరలివచ్చి ఈ సభను విజయవంతం చేసి లంబాడీల ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ లంబాడి జేపీసీ నాయకులు భానోతు భాస్కర్ నాయక్ తేజావత్ మంగు నాయక్ భూక్యా సమ్ములల్ నాయక్ బాధవత్ ప్రదీప్ నాయక్ పంతుల్య నాయక్ పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ తరుణ్**
**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం**




దేవరుప్పుల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరుప్పుల బ్రాంచ్ మేనేజర్ తరుణ్ అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం స్వచ్ఛతా హీ సేవ 2025 పక్షోత్సవాలలో భాగంగా శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరుప్పుల వారి ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను వైద్య సిబ్బందితో కలిసి శుభ్రం చేసి డోజర్ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు మండల వ్యప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవలో భాగస్వామ్యులై వారి ఇంటి పరిసరాలను గ్రామాలను శుభ్రపరచుకొని దేశాన్ని క్లీన్ ఇండియాగా తీర్చిదిద్దాలని సూచించారు. పరిశుభ్రత అంటే ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ వైద్య సిబ్బంది సంపూర్ణ రామకృష్ణ వసంత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సిబ్బంది విడ్స్ ఫైనాన్షియల్ లిటరసీ సిసి సంతోష్ కౌన్సిలర్ లు పసులాది ప్రశాంత్ బీరెల్లి రవివర్మ పాము స్వాతి పంచాయతీ కార్యదర్శి మధుకర్ కారోబార్ వెంకటరెడ్డి ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు బతుకమ్మ వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య..చెన్నారావుపేట మండలంలోని బోజేర్వు ఎంపీయుపిఎస్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు ఎర రవీందర్ గారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక మహిళలు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేశారు. అనంతరం, బతుకమ్మ పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆటపాటలతో పాఠశాల ఆవరణలో సందడి చేశారు.అనంతరం సాయంత్రం పాఠశాల నుంచి బతుకమ్మలతో ఊరేగింపు గా వూళ్ళో కి వచ్చి పిల్లలు పెద్దల తో ఆట పాటల తో సందడి గా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పూల సువాసనలతో, పాటల హోరుతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పరమేశ్వర్, రమేష్ ,రాజు విజేందర్ ,శ్వేతా శ్రీ , స్థానిక మహిళలు, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు

**- ఎంపీడీవో శ్రీవాణి..**





చెన్నారావుపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి ఆధ్వర్యంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ శ్రీవాణి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులలో విద్య ఆవశ్యకతను, ఉన్నత శిఖరాలకు ఎలా చేరుకోవాలో తెలియచేసారు. అలాగే బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి వారితో వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అతిథి భోజనం



పాలకుర్తి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం వావిలాల ఉన్నత పాఠశాల యందు శనివారం విద్యార్థులకు అతిథి ఏర్పాటు చేశారు. వావిలాల గ్రామ వాస్తవ్యులైన గంట శ్యామ్ విద్య రంగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన సందర్భంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వావిలాలలోని 120మంది విద్యార్థులకు చికెన్ తో భోజనము ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమాన్ని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు శ్రీ గంటా రవీందర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య, పాఠశాల చైర్మన్ కొనుకటి రాణి, యాకూబ్ రెడ్డి,భూస రాజు అంజయ్య స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తండ మల్లయ్య,ఉపాధ్యాయులు వరప్రసాద్ ,సోమని నాయక్, బాలాజీ ,కొండయ్య, జస్సితారాణి , సుగుణ దేవి, కవిత ,సాంబయ్య కిషన్,సరేష్ ,పాల్గొన్నారు.

# ఘనంగా అల్లం నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు

## అల్లం నాగేశ్వర్ రావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు...





కేసముద్రం, సెప్టెంబర్ 20: కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు,పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అల్లం నాగేశ్వర్ రావు జన్మదిన పురస్కరించు కొని మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మీ సాయి గార్డెన్ నందు టీం ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మహా రక్తదాన శిబిరం నిర్వహించి పలువురు యువకులు రక్తదానం చేశారు. అంతకముందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్,గ్లాసులు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లం నాగేశ్వర్ రావు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించా లని, ఉన్నత పదవులు చేపట్టాలని,భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా పెద్దలు, ప్రముఖులు, ఆయన అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, సీనియర్ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్,గ్రామ కమిటీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఏఎన్ఆర్ అభిమానులు,ప్రముఖులు పాల్గొన్నారు.





# ఉచిత మెగా వైద్య శిబిరం

## - హాజరైన జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



తరిగొప్పుల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ హాజరై వారు మాట్లాడుతూ ఆరోగ్య భారత్ లక్ష్యంగా తరిగొప్పుల మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి మండలం నలుమూలల నుంచి సుమారు 300 మందికి కంటి మరియు గుండె సంబంధిత వారికి డాక్టర్లు వారికి పరీక్షలు నిర్వహించారు కంటి సమస్య ఉన్నవారికి కళ్ళజోడు అందించారు బీపీ మరియు షుగర్ ఉన్నవారికి మందులు అందించారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు మెడికవర్ మరియు శరత్ ఐ కేర్ వైద్య బృందానికి వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య సేవాపక్షం జిల్లా కన్వీనర్ శశిధర్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు బల్ల శ్రీనివాస్ జిల్లా కిషోర్ మోర్చా ఉపాధ్యక్షులు ఏడెల్లి రామ్ నర్సింహారెడ్డి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి కొన్నే రాజు మండల యువమోర్చా అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ సోషల్ మీడియా మండల కన్వీనర్ కలకుంట్ల రాజేందర్ ఓబీసీ మోర్చా మండలాధ్యక్షులు కావాటి రాజు పెద్ద రాజు అరవింద్ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రాజశేఖర్ అనిల్ సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.






# కేజీబీవీ ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి

## - మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటున్న విద్యార్థినులు

## - డి ఎస్ ఎఫ్ ఐ నేతలతో వెల్లడించిన విద్యార్థినులు



గూడూరు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ లో జరిగిన ఘటన పై వాస్తవాలు తెలుసుకోవడానికి శనివారం డిఎస్ఎఫ్ఐ బృందం పాఠశాల విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ 5 క్వింటాళ్ల బియ్యం మాయం జరిగిన సంఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి అని, విచారణలో తేలిన బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని అని వారి డిమాండ్ చేశారు.అదే విధంగా జరిగిన ఘటన పై విద్యార్థినిలు మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటూ, మా స్పెషల్ ఆఫీసర్ ను కావాలని రాజకీయ కుట్రలు చేసి ఇరికించాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒకవేళ మా స్పెషల్ ఆఫీసర్ కనుక తప్పు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకున్న పర్వాలేదని విద్యార్థినులు మొరపెట్టుకున్నారు. విచారణ అధికారులు వస్తున్నారు వెళ్తున్నారు కానీ మా విద్యార్థుల రిపోర్ట్ కూడా తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.. మా విద్యార్థుల రిపోర్టు తీసుకోకుండా ఎలాంటి చర్యలు తీసుకున్న మేము ఉపేక్షించమని తెలిపారుఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ ఐ మండల ఇన్చార్జి వీరేష్,నవీన్, సురేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో శ్రమధానం




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్):- జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ సానిటేషన్, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం స్వచ్ఛతా హి సేవ 2025 పక్షోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న నేపథ్యంలో యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ - 2025 కార్యక్రమం మండలం లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో నిర్వహించి శ్రమధానం ద్వారా కాలేజీ పరిసరాలను శుభ్రం చేసి డోజర్ ద్వారా పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మేనేజర్ మూర్తి యు బి ఐ బ్యాంక్ మేనేజర్ ఉత్తమ్ మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవ లో భాగం అయ్యి వారి వారి ఇంటి పరిసరాలను వారి గ్రామాలను శుభ్రపరచుకొని ఈ దేశాన్ని క్లీన్ ఇండియా గా తీర్చిదిద్దలని సూచించారు, ఈ కార్యక్రమం లో జిల్లా మేనేజర్ మూర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఉత్తమ్ బ్రాంచ్ సిబ్బంది, విడ్స్ ఫైనాన్సియల్ లిటరసీ కౌన్సెలర్స్ అనిల్ గౌడ్ నవీన్ ఉదయ సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# వివాహితను లైంగికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తికి రిమాండ్

కొడకండ్ల,సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండలంలోని సెప్టెంబర్20న పాకాల గ్రామానికి చెందిన రాచకొండ కుమార్ వివాహితను లైంగికంగా వేధిస్తున్న కేసులో కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. పాకాల గ్రామానికి చెందిన రాచకొండ సాయికుమార్ (30) తండ్రి బిక్షం, ఓ వివాహితను చాలా రోజులుగా శారీరకంగా ,మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నాడు. దీంతో కుమార్ పెట్టే ఇబ్బందులకు తట్టుకోలేక ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. 13 వ తేది శనివారం రోజున కొడకండ్ల పోలీస్ స్టేషన్లో ఆ వివాహిత మహిళా ఫిర్యాదు చెయ్యగా ఫిర్యాదుకు వెంటనే స్పందించిన ఎస్సై రాజు, కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు గ్రామంలోని పెద్దలతో పాటు బంధువుల నుంచి వివరాలు సేకరించారు. సాక్షాధారాల మేరకు కుమార్ నీ అరెస్టు చేసి రిమాండ్కి తరలించామని ఎస్సై రాజు తెలిపారు.

# విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ సమయపాలన, అంకితభావం అలవర్చుకోవాలి

## - జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి
## - ఉప్పరపల్లి హైస్కూల్ కు రెండు ఫ్యాన్లు బహుకరణ
## - త్వరలో పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మిస్తాం



చెన్నారావుపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై స్ఫూర్తి అవగాహన కార్యక్రమం మరియు తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి వరంగల్ జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, నృత్యం, సంగీతం వంటి విభిన్న విభాగాలలో సాధించిన విజయాలు గర్వంగా చెప్పదగినవి అని గుర్తుచేశారు. విద్యార్థులు విజయం సాధించడానికి క్రమశిక్షణ, సమయం పట్ల నిబద్ధత, నిరంతర కృషి ముఖ్యమని సూచించారు. పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి హాజరై విలువైన సూచనలు అందించారు. పాఠశాలకు రెండు ఫ్యాన్లు బహుకరించారు. పాఠశాల ప్రధాన ద్వారం నుండి ప్రధానోపాధ్యాయుని కార్యాలయం వరకు సిమెంట్ రోడ్డు వేయుటకు తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా రాం



రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ, ఆసక్తి, సామర్థ్యాలకు తగ్గట్టు సరైన కెరీర్ ఎంపిక చేసుకోవాలని, అందుకు అనుగుణంగా ఉన్నత పాఠశాల దశనుండే కృషి చేయాలని, ఎన్ని ఒత్తిడులు ఎదురైనా లక్ష్యం దిశగా ప్రయత్నాలు చేయాలని, కలలు కనడమే కాకుండా వాటి సాకారానికి క్రమశిక్షణతో, పట్టుదలతో కృషి చేయాలని కోరారు. కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజానికి ఉపయోగపడే దిశలో జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, సమయపాలనతో పాటు నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, పోటీ పరీక్షల పట్ల చురుకైన దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై అధిక ఒత్తిడి లేకుండా వారిని ప్రోత్సహిస్తూ, వారి ఆసక్తులను గౌరవించాలని, మంచి విలువలు, నీతులు నేర్పించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు సాధించిన రాష్ట్ర, జోన్, జిల్లా స్థాయి క్రీడా మరియు సాంస్కృతిక ఫలితాలను ప్రస్తావిస్తూ, స్నేహపరమైన వాతావరణం, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, తల్లిదండ్రుల సహకారం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. సునీత ,కె. సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ. ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, ఎల్ మొగిలి,జి సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, బి. రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్

పాలకుర్తి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా 584 మండలాల ఉద్యమకారుల చైతన్య యాత్ర విజయవంతంగా జరుగుతున్న భాగంలో యాత్ర పాలకుర్తి కి చేరుకుంది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ చలో ఇంద్ర పార్క్ హైదరాబాద్ అక్టోబర్ 26 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఉద్యమకారుల హామీల అమలుకు వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, 250 గజాల ఇంటి స్థలం, 25వేల పెన్షన్ హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఉచిత బస్సు, ట్రైన్ ,ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాలలో 20% కోటా కేటాయించాలని, 1200 మంది అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, స్థానిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని పదవులు కేటాయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ సంఘీ వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు అనుముల అంజిరావు, జనగామ జిల్లా అడక్ కమిటీ గుగులోతు రాములు నాయక్, మండల గౌరవ అధ్యక్షులు వంగాల తిరుపతిరెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ మాటూరు యాకయ్య గౌడ్, వీరమల్ల రాజు, ఎడవెల్లి దండయ్య, ఐరన్ల మార్కండేయ, జోగు పరుశురాములు, పనికిరా చేరాలు, పొన్నం యాకయ్య, ఆరూరి సోమయ్య,గాదెపాక యాకయ్య, సొమ్మల్లు, మహేందర్, కోందురుమల్లు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం...

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్



చెన్నారావుపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య పేద ప్రజల కుటుంబాలలో సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు.. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన తోగరు సునీత కుమారస్వామి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 26000/-రూపాయలు అందించారు....ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, చెన్నారావుపేట కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కర్దూరి సంపత్ రెడ్డి, ఊరుగొండ కుమారస్వామి అమ్మ చిరంజీవి రమేష్ షేక్ ఇమామ్ సింగరా బోయిన రాజు మొగులోజు దామోదర్ మల్లాడి వీరారెడ్డి ఊరుగొండ చేరాలు దయ్యాల బాలకోమురు దయ్యాల రాజాలు నల మాస శ్రీను పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధ్యాయునిగా అవార్డు పొందడం గర్వకారణం

## - ప్రధానోపాధ్యాయులు బోల్లం ఉప్పలయ్య
## - జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ కి ఘన సన్మానం.....



నెల్లికుదురు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య) జిల్లాఉత్తమ ఉపాధ్యాయునిగాఎంపీ యుపిఎస్ ఉపాధ్యాయులు కుమార్‌కి రావడం అత్యంత గర్వకారణంగా ఉందని ఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లం ఉప్పలయ్య అన్నారు. శనివారం మండలంలోని సీతారాంపురం ఎంపీయు పి ఎస్ పాఠశాలలోప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో కలిసి జిల్లాఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డుపొందిన కుమార్ కి శాలువా కప్పి, పూల మాలవేసి ఘనంగాసత్కరించారు. ఈకార్యక్రమంలో సతీష్ రెడ్డి, శేఖర్, బ్రహ్మం, శ్రీను,ఉపాధ్యాయులు రవీందర్, మధు, ప్రశాంత్ పాల్గొన్నారు.

# పివైఎల్ రాష్ట్ర శిక్షణ తరగతులు జయప్రదం చెయ్యండి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 20 ఈనెల 25 26 తేదీలలో సూర్యాపేట జిల్లా కోదాడ టౌన్ లో రెండు రోజులపాటు పివైఎల్ రాష్ట్ర శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం అన్నారు. నిర్మాణం పని విధానం కామ్రేడ్ బండారు ఐలయ్య పివైఎల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు,మతం పాసిజం అంబటి నాగయ్య విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల పై కామ్రేడ్ జేవీ చలపతిరావు సిపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,నిరుద్యోగ సమస్య కామ్రేడ్ గౌని ఐలయ్య సిపిఐ ఎమ్ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మార్క్సిస్ట్ మహోపాద్యాయుల జీవిత చరిత్రుకామ్రేడ్ మధు సిపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. కావున యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



## - టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం దేవరుప్పుల మండలంలోని నీర్మాల, రామరాజుపల్లి రెండు గ్రామాల ఎంపిటిసి క్లస్టర్ నీర్మాలలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహం చెందవద్దని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని గ్రామస్థాయిలో కార్యకర్తల సమన్వయంతో పార్టీ గెలుపు కోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు మండల ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ లు గ్రామ కో ఆర్డినేటర్ లు అనుబంధ సంఘాల నాయకులు మండల ముఖ్య నాయకులు ఆయా గ్రామాల గ్రామ నాయకులు మహిళా నాయకురాలు యూత్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలపై అవగాహన**
**- స్వచ్ఛత హి జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్**




దంతాలపల్లి,సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకొని ప్రతి కుటుంబం మరుగుదొడ్డి,ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని స్వచ్ఛతా హి జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జ్యోతి బా పూలే పాఠశాలలో స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పర్యావరణ పై అవగాహన ను ప్రోత్సహించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకొని,ప్లాస్టిక్ ను నివారించాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ తమ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ,గ్రామాన్ని శుభ్రపరచుకున్నట్లయితే దేశం మొత్తం కూడా స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో విజయవంతం చేసిన వాళ్ళం అవుతామని సూచించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ తమ తల్లిదండ్రులకు,చుట్టూ పక్కల వారికి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ,ఎంపిఓ అప్సర్ పాషా,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండలకేంద్రం లోని జాగృతి విద్యానికేతన్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు ఈగల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేశారు. అనంతరం, బతుకమ్మ పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆటపాటలతో పాఠశాల ఆవరణలో సందడి చేశారు. పూల సువాసనలతో, పాటల హోరుతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# కార్యదర్శికి వినతిపత్రం అందించిన జీడి చంద్రకళ



కొడకండ్ల,సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం చేయూత పెన్షన్ దారుల పెంపుకొరకై పిలుపునిచ్చిన సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందించిన సందర్భంగా, కొడకండ్ల మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన చేయూత పెన్షన్ దారులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేయూత పెన్షన్లు మొత్తం పెంచుతాను అని చెప్పి అధికారం వచ్చిన నేటి వరకు పెంచక పోవడం చాలా సిగ్గుచేటు అని ఎంఆర్ పిఎస్ ఇన్చార్జ్ సునీల్ అన్నారు.అదే విధంగా గ్రామ అధ్యక్షురాలు జీడి చంద్రకళ మాట్లాడుతూ వికలాంగులమైన మేము ఏ పని చేసుకోలేక అనేక ఇబ్బందుల పాలు అవుతున్న కూడా కనీసం ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ కళ్ళు తెరిచి ఇప్పటికైనా పెంచిన పెన్షన్లను వెంటనే అందించి అలాగే ఇప్పటివరకు సదరం సర్టిఫికెట్ పొందిన అర్హత కలిగి ఉండి కూడా పెన్షన్ అందుకోలేని వారు మండలంలో చాలామంది ఉన్నారు. కావున వారందరికీ త్వరగా పెన్షన్ దించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్దారులు అందరూ పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పింఛన్లు పెంచాలి



కొత్తగూడ సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి కి వికలాంగుల వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వికలాంగులు, వితంతువులు, వృద్ధులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు తాటి సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులు వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు మరియు చేనేత కార్మికులకు అందరికీ పెన్షన్లు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. తక్షణమే పెన్షన్లు పెంచాలి లేనిపక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయనఅన్నారు. ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్ మిడతపల్లి యాకయ్య మాదిగఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్య శంకర్ మాదిగ చేయూత పింఛన్ దారులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



కేసముద్రం:సెప్టెంబర్ 20: అత్తగారింటి వేధింపులు తట్టుకోలేక తేజావత్ లైల అనే ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. శనివారం ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం..గూడూరు మండలం పడమటి తండాకు చెందిన తేజావత్ ఈర్య చిన్న కూతురు అయిన తేజావత్ లైలా ను 2021 సంవత్సరంలో గిర్ని తండా కు చెందిన బానోత్ వినోద్ తో వివాహం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా లైలా ను అదనపు వరకట్నం తెమ్మని ఆమె భర్త వినోద్, అత్త బానోత్ కమిలి, వినోద్ వాళ్ళ తాత బానోత్ రామకోటి వేదిస్తుండగా ఈనెల 13వ తేదీన లైలా ఎలుకల మందును కూల్ డ్రింక్ లో కలుపుకొని త్రాగి ఎవరికీ చెప్పకుండా ఉంది. ఈనెల 14వ తేదీన లైలాకు కడుపు నొప్పి రావడంతో విషయాన్ని తన భర్త వినోద్ కు ఫోన్ చేసి చెప్పగా అతను వచ్చి ఆమెను వెంటనే మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రి కి తరలించగా, మెరుగైన చికిత్స గురించి మహబూబాబాద్ ధరణి ప్రైవేటు ఆసుపత్రి కి, అక్కడ డాక్టర్ లు సీరియస్ ఉందని చెప్పగా ఈనెల 19వ తేదీన, శుక్రవారం రాత్రి 9.00 గంటల సమయంలో మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండ గా మార్గమధ్యలో మృతి చెందిందని మృతురాలి తండ్రి తేజావత్ ఈర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వినోద్, కమిలి, రామకోటి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# విద్యార్థులకు చదువు సంస్కృతి సాంప్రదాయాలు అవసరం

- పిల్లలకు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలి
- డైరెక్టర్ కాలు నాయక్
- గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు




మరిపెడ,సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కేరళ మోడల్ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరా లను ఘనంగా నిర్వహించారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను ఒకచోట పేర్చి పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు ఆడారు. విద్యార్థులు మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మను నిమజ్జనం చేశారు.బతుకమ్మ పాటలతో పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వారు తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతి రూపం బతుకమ్మ పండుగ అని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ వేడులను నిర్వహించడం జరిగిందన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఆటలు ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జరుపుల కాలు నాయక్,అఫ్జల్,ప్రిన్సిపల్ బెన్నిథామస్,జోసఫ్, సురేష్,సరూప్ జోసెఫ్, రమణారావు, శ్రవణ్, అప్సర్ హరిత,వసంత్ శ్రీలక్ష్మి, నాగయ్య, ఉమా,మినీ బెన్నీ,స్వప్న,మైథిలి,షాహిన్, సీమా, సన,సురేష్, మోహిన్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ వేడుకలు



మరిపెడ,సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో మరిపెడ పాఠశాలలో ఘనంగా ముందస్తుగా బతుకమ్మ వేడుకలు చేయడం జరిగింది.పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు,మహిళా ఉపాధ్యాయులు వివిధ రకాలైనటువంటి పూలను సేకరించి బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ, ఆనందోత్సాహాలతో ఘనంగా వేడుకలు జరిపారు.చివరగా బతుకమ్మలను సాగనంపడానికి ఏర్పాటుచేసిన నీటిలో వదలడం జరిగింది.ఇలాగే సహజమైనటువంటి పూలతో నీరు సుభ్రమై, ఆరోగ్యాన్ని ఇస్తుందని, సహజమైన రంగులతో, పుష్పాలతోనే బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల,శ్రీశైలం,నెహ్రూ, స్వప్న,ప్రకాష్,శౌరి,రమేష్ రెడ్డి, లెనిన్,ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం, సురేష్,బాబురావు,అనిత, రాజకుమారి,సుధా, మంజుశ్రీ,పద్మ,భువనేశ్వరి, శంకర్,సుజాత,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత



కురవి సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య): సిరోల్ మండలం చింతపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు చింతపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులు భూక్య బిచ్చ,మాలోత్ స్వాతి,నారగాని శాంతమ్మ ,తోడుసు శ్రీను,లకు అందజేశారు.కార్యక్రమం లో సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేరిపోతుల మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల రామకృష్ణ,చిర్రా అశోక్ ,గంద సిరి యాకయ్య భూక్యా బీమ్ సాగర్ భూక్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషల్ క్యాంపు

## - మహిళలకు పరీక్ష నిర్వహించిన డాక్టర్ పార్వతి



మరిపెడ,సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్పెషల్ క్యాంపును ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తొర్రూర్ డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి పర్యవేక్షించారు.అనంతరం డాక్టర్ పార్వతి మహిళలకు గర్భసంచి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్ స్కానింగ్ చేశారు. ఈ స్కానింగ్ లో 90 మంది పరీక్షలు నిర్వహించి ఈ వ్యాధిపై మహిళలకు అవగాహన కల్పించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సౌజన్య,వెంకన్న, పూజిత,కమ్యూనిటీ స్పెషల్ ఆఫీసర్ కమల,పీహెచ్ఎన్ఓ మంగమ్మ, సూపర్వైసోర్ కృష్ణ,ఆచార్యులు,సుదర్శన్, లక్ష్మీ కుమారి,మాధవి, స్టాఫ్ నర్స్ సుజాత,రత్న కుమారి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏ ఎన్ ఎం ఎస్ కళ్యాణి,స్వప్న, హరీష,ఆశా వర్కర్ కార్యకర్తలు ఆసియా,శ్రీజ పాల్గొన్నారు

# బస్టాండ్ కోసం స్థల పరిశీలన

## ఎన్నో ఏళ్ల కల నెరవేరుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు






చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి బస్టాండ్ ఏర్పాటు కొరకై శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి స్తల పరిశీలన చేయడం జరిగింది. త్వరలో నూతన బస్టాండ్ పనులు ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. గ్రామస్తులు ఎన్నో ఏళ్ల కల నెరవేరుతుందని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన రమేష్, పీసీసీ మెంబెర్స్, జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు, ఉపాధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్స్, మండల నాయకులు, యువజన మరియు మహిళా నాయకులు,ఝల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



కొత్తగూడ సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్ ( సూర్య) మండలకేంద్రంలోని పిఏసిఎస్,ఎదుళ్ళపల్లి యూరియా పంపిణీ కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల మాట్లాడుతూ... రైతులందరికీ పారదర్శకంగా యూరియా అందేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు వివరాలు సేకరించి ఆన్లైన్ మిషన్, రిజిస్టర్‌లో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని చెప్పారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది కలుగకుండా సౌకర్యాలు కల్పించామని తెలిపారు. నిత్యం యూరియా పంపిణీపై అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధుల్లో ఉన్నారని, రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయ శాఖ, సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదాంలలో నిల్వ ఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులతో మాట్లాడుతూ... ఎలాంటి పంటల వేశారు, వారికి ఇప్పటిదాకా ఎంత యూరియా అందింది ఇంకా ఎంత అవసరం అవుతుంది అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకన్నారు. జిల్లా అధికారి వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్ కుమార్, ఏఈఓ లు ఉన్నారు.

# బడిలో బతుకమ్మ వేడుకలు



కురవి సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని బలపాల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.ఈ సంద ర్భంగా బతుకమ్మ పోటీలు ఏర్పాటు చేశారు.విద్యార్థినిలే స్వయంగా ఇంటి దగ్గర నుండి తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చుకుని వచ్చారు.బతుకమ్మలుతయారుచేయడం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు మహన్య, తనుశ్రీ, సహస్రలకు ఉపాధ్యాయురాలు మమత సహకారం తో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానోపాద్యాయురాలు తేలుకుంట్ల సునీత అందజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు మమత,జ్యోతి, వినోద్ కుమార్, రామారావు, ప్రభాకర్ ,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

## - బతుకమ్మ పండుగ మన తెలంగాణ అస్తిత్వం
## - హెచ్ఎం కొమ్మవరపు కృష్ణయ్య



దంతాలపల్లి,సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): బతుకమ్మ పండుగ మన తెలంగాణ రాష్ట్ర అస్తిత్వం అని దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అన్నారు. శనివారం పాఠశాలలో పిటిఎం సమావేశం,విద్యార్థులచే ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో జరిగే విద్యా కార్యక్రమాలను పిల్లలు క్రమశిక్షణతో నేర్చుకుంటే భవిష్యత్లో ఉన్నత స్థితికి చేరుకుంటారని,తల్లిదండ్రులు ఇంటి వద్ద ఒక కంట కనిపెట్టాల్సిన అవసరం ఉందని, తద్వారా మీరు మేము పిల్లలకు ఉజ్వల జీవితం ఇవ్వవచ్చని, ఇదే విధంగా మీ సహకారం తో ఈసారి కూడ పదవ తరగతి లో నూటికి నూరు శాతం సాధిద్దామని అన్నారు.బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆస్తిత్వం అని, దీని ద్వారా మన ఆచార, సంప్రదాయం, ఆడపడుచులు తొమ్మిది రోజులు వివిధ రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఒకదగ్గరికి చేరి ఆనందసందోహాలతో పల్లె జీవన విధానాన్ని బతుకమ్మ పాటల్లో పాడుతారని వివరించారు. అనంతరం పిల్లలు పేర్చిన బతకమ్మలు ఒక దగ్గర చేర్చి తల్లిదండ్రులు,పిల్లలు అంగరంగ వైభోగంగా బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమం లో పిల్లల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి, రిషిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా బతుకమ్మ సంబరాలు



గార్ల సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ ( సూర్య ) ?మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బతుకమ్మ వేడుకలను మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.స్థానిక నిర్మల హైస్కూల్ లో బతుకమ్మ పండుగను విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.?పండుగ సందర్భంగా పాఠశాలలో పూలతో బతుకమ్మ ను అందంగా అలంకరించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. తెలంగాణ సంస్కృతిని, బతుకమ్మ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా నిర్వహించారు.?పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మెర్సీ వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ స్మిత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని మహిళలను గౌరవించే గొప్ప పండుగని మన సంస్కృతిని భావి తరాలకు అందించడం మన బాధ్యత" అని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిస్టర్స్ కొచ్చు తెరిసా సిస్టర్ ఆన్సలిను సిస్టర్ లిస్సి నాగమల బంగారమ్మ కళ్యాణి రమణ కరుణ శిరోమణి నజియా ప్రణతి సిజి స్వప్న నందిని విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదర్శ హైస్కూల్ లో బతుకమ్మ సంబరాలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్):-జనగామ లోని ఆదర్శ హైస్కూల్ ఇం/మీ పాఠశాల లో దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ ఉత్సవంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో, బతుకమ్మ ఆటలతో పాఠశాల పండుగ వాతావరణంత కళకళలాడింది ఈ కార్యక్రమాలను, ఆటపాటలను ప్రిన్సిపాల్ పిన్నింటి స్వాతి కరెస్పాండెంట్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు,

# సెయింట్ మేరీస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు





జనగామ టౌన్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలో మందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డిగారు పాల్గొని పిల్లల్లో మంచి ఉత్సాహాన్ని నింపారు.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక తరగతి నుండి ఒక్కొక్క బతుకమ్మను తయారు చేసి, పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల బతుకమ్మలతో వికసించేలా చేయడం జరిగింది.విద్యార్థులంతా బతుకమ్మ పాటలకు నాట్యం చేశారు...బతుకమ్మ సంబరాలలో భాగంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది..

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీకి ఎన్నిక

## - 23న భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి
## - సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



మరిపెడ,సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):ఈనెల 23న భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు.శనివారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఇటీవల కాలంలో నర్సింహాలపేట మండల కేంద్రంలో జరగగా, మరిపెడ మండల కేంద్రం నుండి జిల్లా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారిగా కొండ ఉప్పలయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులుగా సురబోయిన బిక్షం,పసుపులేటి యాదగిరి, దుండివీరన్న లను ఎన్నుకున్నారని,సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అందకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం సరికాదని వారన్నారు.ఎన్నో సంవత్సరం నుంచి బిల్డింగ్ కార్మికులు మరణానికి సంబంధించిన ప్రమాద బీమా 10 లక్షల పెంచాలని అలాగే సాధారణ మరణానికి సంబంధించిన ప్రమాద బీమా రెండు లక్షలకు పెంచాలని కొట్లాడుతున్న సందర్భంగా ప్రభుత్వం దానిని అమలు చేసి ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి వేల కోట్ల రూపాయలను ఆ సంస్థకు అప్పగించడం దారుణమైన విషయమని వారన్నారు. తక్షణమే ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పి విషయాన్ని బిల్లింగ్ కార్మికులకు లేబర్ ఆఫీస్ నుండి వారికి నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఈనెల 23 వ తారీఖున సమస్యల సాధనకై మహబూబాద్ జిల్లా కలెక్టరేటను ముట్టడి చేస్తామని వారు పిలిపించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మండల నాయకత్వం పాల్గొన్నారు.

# పిఆర్‌టియుటిఎస్ ద్వారానే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

## - పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎం ఎల్ సి




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్):- జనగామ పట్టణంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం స్థానిక వేడుకల మందిరములో పీ ఆర్ టి యు టిఎస్ జనగామ జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు మిత్రులు సోదరులు కొల్ల మహిపాల్ రెడ్డి వహించాగా, సమన్వయ కర్తగా జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్, నల్గొండ మరియు ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ.పింగిలి శ్రీపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 12 మండలాల నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా జిల్లా ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు . ఈ నివేదిక పై వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చర్చించి ఆమోదించడం జరిగింది.అనంతరం జనగామ జిల్లాలో ఇటీవల ప్రమోషన్ పొందినటువంటి 46 మంది ఉపాధ్యాయులను పీ ఆర్ టి యు టిఎస్ జనగామ జిల్లా సంఘ పక్షాన ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ నల్గొండ మరియు ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కేవలం పీ ఆర్ టి యు టిఎస్ సంఘం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు త్వరలోనే ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నూతన హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో క్యాష్ లెస్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలియజేశారు . అదేవిధంగా టెట్ సమస్య నుండి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించేలా పిఆర్టియు సంఘం కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు, జీవో 317 అమలు సందర్భంగా వివిధ జిల్లాలకు బలవంతంగా కేటాయించబడిన ఉపాధ్యాయులను వారి వారి సొంత జిల్లాలకు లాంగ్ డిప్యూటేషన్ ఇప్పించడానికి జీవో నెంబర్ 90 విడుదల చేయించడం జరిగిందని ,90 జీ వో లో స్వల్ప మార్పులు చేయించి అందరూ ఉపాధ్యాయులకు లాభం జరిగేలా పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని తెలిపారు అదేవిధంగా సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం అనే నినాదాన్ని నిజం చేయడం కోసం మొన్న జరిగినటువంటి సెప్టెంబర్ 1 ఇందిరా పార్క్ లో మహాధర్నా నిర్వహించిన విషయం మీ అందరికీ తెలిసినప్పటికీ రేపు రాబోయే డిసెంబర్ 9వ తారీఖు నాడు ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ అమలుపై అల్టిమేటమ్ ఇవ్వడానికి జనగామ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం నుండి పిలుపునివ్వడం జరిగింది నిన్నటి రోజు మైనారిటీ గురుకుల పాఠశాలకు సమయసారిణిని మార్పించడం జరిగింది మరికొద్ది రోజుల్లో అన్ని గురుకులాలకు సమయ సారినికి మార్పు ఉత్తర్వులు వస్తాయని తెలియజేశారు. ఈ విధంగా ఉపాధ్యాయులకు ఏ చిన్న సమస్య వచ్చినా పిఆర్టియు సంఘం ముందుండి సమస్య పరిష్కారాన్ని సూచించి అమలు చేపిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో 12 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, సీనియర్ సభ్యులు మరియు గౌరవ ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో హాజరై దాదాపు 250 నుండి 300 వరకు హాజరయ్యారు,

# వరంగల్ మాజీ డీఈవో పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును వెంటనే నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**
**- వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరి కమిటీ మెంబర్, పాలకుర్తి విజయ్ కుమార్**

వరంగల్ టౌన్, మేజర్ న్యూస్ వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు మానిటరింగ్ సెల్ సమావేశం జిల్లా చైర్మన్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ అందరి ముందు సుజన్ తేజను కులం పేరుతో దూషించిన మాజీ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ కోరారు మామిడి జ్ఞానేశ్వర్ వరంగల్ జిల్లాలో పని చేసిన సమయంలో విద్యా సదస్సుపై "జూమ్ మీటింగ్" ఏర్పాటు చేసిన సందర్భంలో ఎ. యం. ఓ. సుజన్ తేజ డి.ఇ.వో గారితో చర్చించుచుండగా, తక్కువ జాతికి చెందిన నువ్వు జేబులోకి పచ్చ ఇంక్ పెన్ను రాగానే లెక్కచేయకుండా నాకే ఎదురు సమాధానం చెప్పుతావా అంటూ కోపోద్రేకంలో అసభ్య పదజాలం వాడుతూ, కులం పేరుతో దూషించి అందరి ముందు అవమాన పరిచినట్లు తెలిపారు. ఈ విషయం గురించి డి.ఇ.వో. జ్ఞానేశ్వర్ పై స్థానిక పోలీసు స్టేషన్ సుబేదారిలో , జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అఖిలపక్ష ఉపాధ్యాయ సంఘాలు కూడా డి.ఇ. ఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నర్సంపేట ఏసీపీలు, జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు తదితరులు పాల్గొన్నారు. తక్షణమే స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్అప్పటి ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వరంగల్ పోలీసులను ఆదేశించారు.




## ఉన్నత విద్యకు నిలయం గురుకుల విద్యాలయం

### - గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని యమున



కొడకండ్ల,సెప్టెంబర్20 మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసిన ఎన్ఈఈటి ఎంట్రన్స్ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే పేరుగాంచిన "గాంధీ మెడికల్ కాలేజీలో" సీటు సాధించిన కొడకండ్ల మండల కేంద్రంలోని టిజిఆర్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థిని జే యమున 2022-2024 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థిని. గ్రామం సోమ్లాతండ, మండలం తొర్రూర్,మహబూబాబాద్ కు చెందిన యమునా ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ విద్యార్థిని సాధించిన గొప్ప విజయంగా పేర్కొన్నారు. గురుకులాలు అనే మాధ్యమం ద్వారా నిరంతరం విద్యార్థులలో విద్యా విలువలు నింపడంలో కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ అవిశ్రాంతంగా శ్రమిస్తూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు నిత్యనూతనమైన ఆలోచనలతో, విద్యా విధానాలతో ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థినులను ముందంజలో ఉంచడంలో వారి యొక్క నిర్విరామ కృషి ప్రశంసనీయం.ఇంతటి గొప్ప విజయానికి తోడ్పాటునందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని యమున మాట్లాడుతూ ఇంతటి గొప్ప ప్రిన్సిపల్ దొరకడం అనేది ఈ యొక్క గురుకుల విద్యార్థినిలు చేసుకున్నటువంటి పుణ్యంగా భావిస్తున్నారు. యమున ను కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు




హన్మకొండ: సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ సూర్య నగరంలోని శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ రోజుల్లో మహిళలు, అమ్మాయిలు రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి, బతుకమ్మను తయారు చేసి, ఆ తరువాత అలంకరించిన ఆ బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ, బతుకమ్మ పాటలు పాడతారు. ఈ బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజుల పాటు జరుగుతాయి.బతుకమ్మ సంబరాలు తెలంగాణాలో అంగరంగ వైభవంగా జరుగుతాయి.ఈ వేడుకల సందర్భంగా ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని పండుగ సంబరాలు జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజుల్లో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేస్తారు. చివరగా తమ సమీపంలో ఉన్న చెరువుల్లో కానీ, నదుల్లో కానీ బతుకమ్మలను నిమజ్జనం చేస్తారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, కోఆర్డినేటర్లు శివ, కోటేశ్వరరావు,అలేఖ్య, డీన్ సుప్రియ, సి బ్యాచ్ ఇంచార్జ్ మధుకర్,ప్రైమరీ ఇన్చార్జి అనిత విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## యూరియా పంపిణీలో స్పృహతప్పి పడిన కార్యదర్శి



**దంతాలపల్లి,సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య):** దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం చేపట్టిన యూరియా పంపిణీ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీపురం గ్రామ కార్యదర్శి అజయ్ సృహతప్పి కింద పడిపోయిన సంఘటన చోటుచేసుకుంది.స్థానికంగా ఉన్న రైతులు తెలిపిన వివరాల ప్రకారం పంచాయతీ కార్యదర్శి అజయ్ కి గత మూడు రోజుల నుండి జ్వరం వస్తూ లో బీపీతో బాధపడుతూ స్పృహ తప్పి కింద పడిపోగా హుటాహుటిన స్థానికంగా ఉన్నటువంటి ప్రవైట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు, ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

# ఆసరా పింఛన్లు పెంచాలి పంచాయతీ కార్యాలయాల ముట్టడి

- రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతో పాటు చేయూత పింఛన్లు తక్షణమే పెంచాలి
- వికలాంగులకు రాజకీయంలో భాగ్యస్వామ్యం కల్పించాలి
- ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో




సంగెం,సెప్టెంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య) వృద్ధులు, వితంతువులు, వికలాంగులు లకు ఎన్నికల సమయంలో ఆసరా పింఛన్లు పెంచుతామని మాట ఇచ్చిన ప్రభుత్వం నేటికీ వాటి ఊసే ఎత్తడం లేదని, వృద్ధులు, వితంతువులకు 4,000, వికలాంగులకు 6,000 పింఛన్ విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ అన్నారు. శనివారం మండల పరిధిలోని కుంటపల్లి, తిమ్మాపురం నార్లవాయి, నల్లబెల్లి గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలను ఎమ్మార్పీఎస్, మండల నాయకుల ఆధ్వర్యంలో ముట్టడి చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లను పెంచుతామని వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఆశ చూపి నేటికీ అధికారంలోకి



వచ్చిన ప్రజా ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వ యాభై ఐదు లక్షల మంది ఆసరా పింఛన్ దారుల ఓట్ల కోసమే ఆనాడు కపట నాటకం ఆడిందని, గెలిచిన తర్వాత వారిని విస్మరించిందన్నారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఈ రోజుకి కూడా పింఛన్ల పెంపుపై ప్రకటనలేదని, వృద్ధులు వితంతువులు వికలాంగులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం,ఇచ్చిన మాట నిలబెట్టుకుని సీఎం రాజీనామా చేయాలని, పింఛన్ పెంచుకుంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని పింఛిన్దారుల పింఛన్ పెంపు కోసం భవిష్యత్తులో ఉద్యమాలకు సిద్ధమన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో కృష్ణన్న ఆదేశాల మేరకు పోరుకు సిద్ధమన్నారు. వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత బీడీ కార్మికుల పింఛన్లు వెంటనే పెంచాలి -మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి పిలుపులో భాగంగా వికలాంగులు, చేయుత పెన్షన్ దారుల తో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు చేరుకొని వి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట ( సి పి హెచ్ పి ఎస్ ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలను పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత బీడీ కార్మికుల పెన్షన్లు 4000 రూపాయలు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 రూపాయలు అమలు చేయాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ లు మంజూరి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకువెళ్తామని అన్నారు. ధర్నా నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మాసాని గోపాల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాదిగ మండల ఉపాధ్యక్షులు కట్ల అశోక్ మాదిగ వి హెచ్ పి ఎస్ మండల అధికార ప్రతినిధి మామిడాల రవీందర్ మాదిగ మాజీ అధ్యక్షులు చిర్రబాబు మాదిగ దామెరప్పల వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి గ్రామ అధ్యక్షులు అభిలాష్ మాదిగ నార్లవాయి గ్రామ అధ్యక్షులు దామెర మనోహర్ మాదిగ పెన్షన్ దారులు వృద్ధులు వితంతువులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఎస్పి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు





జనగామ టౌన్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య జనగామ ఏ ఎస్ పి పండరి చేతన్ నితిన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారి పై కేసులు నమోదు చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు18 , 17 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. తనిఖీలు నర్మెట్ట సీఐ , ఎస్సై నగేష్, జనగామ ఎస్ఐలు , రాజన్ బాబు, భరత్,చెన్నకేశవులులతో సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ, దసరా వేడుకలు





గణపురం రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ నారాయణ శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గణపురం లో శనివారం సాంస్కృతిక వైభవంగా బతుకమ్మ దసరా ముందస్తు పండుగలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నుండి హైస్కూల్ వరకు అన్ని తరగతుల విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పాఠశాల ఆవరణను రంగుల మయం చేశారు. విద్యార్థులు తెచ్చిన పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ, నృత్యాలతో పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పిల్లలు బతుకమ్మ ఆడిన అనంతరం శమీ పూజ నిర్వహించి, ఆ తర్వాత రావణాసుర దహనం కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీ నారాయణ హై స్కూల్ చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేయడంలో ఇలాంటి వేడుకలు ఎంతో ఉపయోగపడతాయని పిల్లలు చదువులోనే కాకుండా, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రతిభ చూపాలని మా పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్,కరెస్పాండెంట్ పోతుగంటి శశిధరాచారి , అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ స్వప్న చారి ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజన్‌బాబుకి ప్రశంస పత్రం



జనగామ టౌన్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజన్ బాబుకి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతీ సింగ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం శనివారం అందుకున్నారు. జనగామ ఆపరేషన్ ముస్కాన్ సంబంధించి తన ప్రతిభ కనబరిచి నందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతీ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్)సెప్టెంబర్20, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పి. కిషన్ కుమార్ ఈ విద్య సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అలాగే మండల విద్యాధికారి గోవర్ధన్,ఉపాధ్యాయులు శ్రీనివాస్, షౌరీలా,శ్రీదేవి, పద్మదేవి, సోమేశ్వర్, స్వర్ణలత, పీఈటి అన్నెపు కుమార్, అటెండర్ నిర్మలబెస్ట్ టీచర్ కిషన్ కుమార్ ను శాసలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.